నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
బుధవారం 7 జనవరి 2026 పేజీలు 8



## జగనన్న లేఅవుట్‌లో
# పొగాకు పంట తొలగింపు

'సూర్య' కథనానికి స్పందన

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగర పరిధిలోని వెంగముక్కపాలెం సమీపంలో ఏర్పాటు చేసిన జగనన్న లే అవుట్ స్థలాన్ని ఆక్రమించి పొగాకు పంట సాగు చేసిన వ్యవహారంపై రెవెన్యూ అధికారులు స్పందించారు. అక్కడ ఉన్న 74 ఎకరాల ఇళ్ల స్థలాల లే అవుట్ స్థలంలో 14 ఎకరాల స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించి పొగాకు సాగు చేసిన వైనంపై నేటి దినపత్రిక సూర్య జిల్లా ఎడిషనల్‌లో మంగళవారం 'జగనన్న లే అవుట్‌లో పొగాకు సాగు' అన్న శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ కథనంపై స్పందించిన ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్డీఓ ఆదేశాల మేరకు ఒంగోలు మండల తహసీల్దార్ పిన్నిక మధుసూదన్ పర్యవేక్షణలో రెవెన్యూ అధికారులు మంగళవారం ఆక్రమిత లే అవుట్ ప్రాంతాన్ని సందర్శించారు. ఆ ప్రాంతంలో సాగు చేస్తున్న పొగాకు పంటను యంత్రాల సాయంతో తొలగించి, స్థలాన్ని చదును చేయించి పూర్వ పరిస్థితులు తీసుకు వచ్చారు. స్థలాన్ని ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్నారు.

# ప్రచార పిచ్చితో పాసు పుస్తకాలపై జగన్ ఫొటో



- రూ. 22 కోట్ల ప్రజాధనం వృథా
- రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో పాసు పుస్తకాలు
- చందలూరులో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, మేజర్‌న్యూస్ : ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పబ్లిసిటీ పిచ్చితో పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్‌రెడ్డి ఫొటోను ముద్రించారని గుర్తుచేశారు. జగన్ బొమ్మ వేయడం కోసం వైసీపీ ప్రభుత్వ పెద్దలు రూ. 22 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేశారని మండిపడ్డారు. జె.పంగులూరు మండలం చందలూరులో మంగళవారం పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రభుత్వం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని ప్రారంభించిందన్నారు. కూటమి ప్రభుత్వం అందజేస్తున్న పాస్ పుస్తకాలు రాజముద్రతో పాటు క్యూఆర్ కోడ్‌తో అత్యంత పారదర్శకంగా రూపొందించినట్లు చెప్పారు. గత ప్రభుత్వ పెద్దలు చేసిన తప్పులను సరిదిద్ది, ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. నూతన పాస్ పుస్తకాల పంపిణీ సమయంలో పట్టాదారుల వివరాలు తప్పుగా నమోదైతే వాటిని తక్షణమే సరిచేసుకునే అవకాశం కల్పించామని




మిగతా 6లో

# 'మీ భూమి - మీ హక్కు' కూటమి ఆశయం

## రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

## రాజుపాలెంలో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జనార్ధన్



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : రైతులందరికీ భూమి శాశ్వత హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. మంగళవారం రాజుపాలెం సచివాలయం వద్ద మీ భూమి - మీ హక్కు పట్టాదార్ పాసు పుస్తకాల పంపిణీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు గ్రామాలకు వచ్చినప్పుడు రైతులు పనులుకు వెళ్లకుండా సమస్యలు పరిష్కరించు కోవాలన్నారు. తాసిల్దార్ రామనాయుడు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాలు మన తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తి అని గత ప్రభుత్వం రైతుల పాస్ బుక్కుల మీద జగన్ ఫోటో ఉందని ఆయన విమర్శించారు. రైతులకు అన్యాయం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం నూతన సంవత్సర కానుక భూ హక్కు పత్రాలు స్థానంలో ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పుస్తకాలు

మిగతా 6లో

## మంత్రిని స్వామిని కలిసిన
# ఎమ్మెల్యే మాలకొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: ఏపి సెక్రటేరియట్‌లో మంగళవారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామిని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. చీరాల నియోజకవర్గ అభివృద్ధి అంశాలు, సంక్షేమ పథకాల అమలుపై మంత్రితో చర్చించారు. నియోజకవర్గ ప్రజలకు సంక్షమ పథకాలు చేరేలా చూడాలని కోరారు.

# పేదల పక్షపాతి కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే ఉగ్ర



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం పేదల పక్షం అని జిల్లా తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మంగళవారం కనిగిరిలోని అమరావతిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరిగిందని చెప్పారు. కుల,మత, ప్రాంత, పార్టీ బేధం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు చీకటి వెంకటసుబ్బయ్య, సింగల్ విండో డైరెక్టర్ కూడలి రోశయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఒంగోలుకు భరోసా
# పోలీసింగ్‌కు కొత్తబాట

## కఠిన నిర్ణయాలతో నేరస్తులకు చట్ట బలం

## మానవీయ దృష్టితో ప్రజల విశ్వాసం గెలుచుకున్న డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు



పోలీసు అనే మాట వినగానే ఒకప్పుడు ప్రజల్లో భయం, సందేహం ఉండేది. కానీ ఒంగోలు పట్టణంలో ఆ భావన క్రమంగా మారుతోంది. పోలీసు అంటే కేవలం కఠినత్వం కాదు, అవసరంలో అండగా నిలిచే వ్యవస్థ అనే నమ్మకాన్ని ప్రజల్లో బలపరుస్తున్నారు ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు. చట్టం అమలులో ఎక్కడా రాజీపడని ఆయన, అదే సమయంలో ప్రజల సమస్యలను సానుభూతితో వింటూ పరిష్కార మార్గాలు చూపుతున్నారు. నేర నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూనే, సామాన్యుల జీవితాల్లో భరోసా కలిగించే పోలీసింగ్ మోడల్‌ను ఒంగోలులో అమలు చేస్తున్నారు.

8 లో...



# పట్టణ ప్రాంతాల్లో మెరుగైన వసతులు కల్పించాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వసతుల కల్పనపై దృష్టి సారించడంతో పాటు మున్సిపాలిటీలకు ఆదాయం పెరిగేలా సంబంధిత మున్సిపల్ కమీషనర్లు వినూత్నమైన ఆలోచనలతో ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి మండల స్థాయి అధికారులతో

మిగతా 6లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి: సిఐ సోమశేఖర్



కొండెపి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండెపి సర్కిల్ పరిధిలోని కొండెపి మండలం, పొన్నలూరు మండలం, మర్రిపూడి మండల గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో ఫ్లెక్సీల ఏర్పాటుకు సంబంధిత అధికారుల అనుమతులు తప్పనిసరి అని స్థానిక సిఐ జి.సోమశేఖర్ తెలియజేశారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నా సంబంధిత గ్రామ పంచాయతీ లేదా ఎంపిడిఓ పోలీస్ అధికారుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. ఒకవేళ అక్రమంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వల్ల గ్రామాల్లో ఉద్రిక్తతలు ఏర్పడినా శాంతిభద్రతల సమస్యలు తలెత్తినా వాటిని ఏర్పాటు చేసిన వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఒకవేళ అనుమతి పొంది ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినప్పటికీ వాటి రక్షణ బాధ్యత ఏర్పాటు చేసిన వారికే ఉంటుంది. ఫ్లెక్సీల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు, అవసరమైన చోట్ల స్వంత ఖర్చులతో సీసీ మెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో శాంతి సామరస్యాలకు విఘాతం కలిగించేలా ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా ఉండే ఫ్లెక్సీలను ప్రదర్శించకూడదని గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని కాపాడడంలో ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు

## 110 మందికి దుస్తులు పంపిణీ




పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: వివేక్ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ బాపట్ల వారిచే బట్టల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రెడ్డిపాలెం గ్రామం నందు సుమారు 110 మందికి వృద్ధులకు చీరలు, కిశోర బాలికలకు డ్రెస్సు లు మరియు యువకులకు ప్యాంటు షర్టు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆనంద్ కుమార్ మేనేజింగ్ ట్రస్ట్, ప్రాజెక్ట్ మేనేజర్ పఠాన్ మహమ్మద్ ఖాన్ ,సూపర్వైజర్స్ మాణిక్యరావు ,షాఖీజా సిబ్బంది ఇమానీయులు , పాస్టర్ డేవిడ్, బుజ్జి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెూమియో ఇమ్యూనిటీ క్యాల్షియం, మెడిసిన్స్ పంపిణీ చేయడం జరిగింది.

## అగ్ని ప్రమాద బాధితులకు చేయూత





రేపల్లె, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని మోర్తోట పంచాయతీ జంగాలపాలెంలో జరిగిన అగ్ని ప్రమాదం వల్ల సర్వం కోల్పోయిన విశ్వనాథపల్లి సుబ్బారావు, విశ్వనాథపల్లి పోతురాజు విశ్వనాథపల్లి శివకుమార్ లను మంగళవారం రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగానే శివప్రసాద్ అగ్నిప్రమాదంలో గృహాలను కోల్పోయిన వారిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. బాధితులకు తక్షణ సాయంగా నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, కూచినపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కంతేటి శివరామకృష్ణ (కిట్టయ్య), ఇసుకపల్లి సొసైటీ ప్రెసిడెంట్ కనగాల వెంకటేశ్వరరావు(బాపయ్య) తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విశిష్ట వ్యక్తి పురస్కారానికి ఎంపికైన 'పుట్టంరాజు'



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దం కి పట్టణానికి చెందిన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి కి విశిష్టవ్యక్తి పురస్కారం కు ఎంపికయ్యారు. నర్సరావుపేటలోని శ్రీ గాయత్రి పరివారక సత్సంగ్ 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 7న ప్రముఖ సాహితీవేత్త, పరిశోధకులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తికి విశిష్టవ్యక్తి పురస్కారం అందించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్రమూర్తి సాహిత్య సేవలను, సమాజానికి అందిస్తున్న మేధోపరమైన కృషిని ప్రశంసిస్తూ సాహితీ కౌముది సంస్థ తరపున అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలిపిన వారిలో సంస్థ గౌరవాధ్యక్షులు వారణాసి రఘురామశర్మ, కార్యదర్శి వి. పోలి రెడ్డి, కోశాధికారి చుండూరి మురళీ సుధాకర రావుతో పాటు సంస్థ సభ్యులు ఉన్నారు. ఈ పురస్కారం శ్రీరామచంద్రమూర్తి సాహితీ ప్రయాణానికి గౌరవప్రదమైన గుర్తింపుగా నిలుస్తుందని వారు తెలిపారు.

## పిహెచ్‌సిని సందర్శించిన అడిషనల్ డిఎంహెచ్‌వో



కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు పిహెచ్సి వైద్యశాలను మంగళవారం అడిషనల్ డి ఎం హెచ్ ఓ. డి ఎల్ ఏ టి ఓ డాక్టర్ సోమ్లా నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్సీ వైద్యశాల పరిసరాలను పరిశీలించి అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఫార్మసీ ల్యాబ్ ఓపి రిజిస్టర్ల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశా వర్కర్ల రివ్యూ మీటింగ్ లో పాల్గొని తగు సూచనలు చేశారు.ప్రజారోగ్య సేవలను మెరుగుపరచడానికి మరియు ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడానికి ఆశ వర్కర్లు గ్రామాలలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో డిపిఎంఓ ప్రదీప్, సబ్ యూనిట్ ఆఫీసర్ రవిబాబు ఆశా వర్కర్లు పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## పిఎంయువై ద్వారా ఇండేన్ గ్యాస్ కనెక్షన్లు పంపిణీ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని ఎలిసా ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరైన లబ్ధిదారులకు స్థానిక తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మి, స్థానిక ఎమ్మెల్యే సోదరుడు, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముత్తుముల సంజీవరెడ్డి, ఇన్చార్జ్ ఎంపీడీవో జెసి చెన్నారావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ నిరుపేదలైన మహిళలకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా నూతనంగా 3. 0 స్కీమును ఏర్పాటుచేసి దారిద్ర రేఖకు దిగున ఉండి, రేషన్ కార్డు కలిగి ఉండి, అందులోని కుటుంబ సభ్యులకు ఎవరికి కూడా గ్యాస్ కనెక్షన్ లేకుండా ఉండి, ఆదాయ పరిమితికి లోబడి ఉన్న పేదల దరినీ పొగ కాలుష్యం నుండి ఆదుకోవాలన్న ఉద్దేశంతో ఉజ్వల యోజన స్కీమ్ ఏర్పాటు చేయబడిందని తెలియజేశారు. అందులో భాగంగానే స్థానిక ఎలిసా ఇండేన్ ద్వారా గతంలో 446 మందికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయబడ్డా యని, ప్రస్తుతం మంజూరైన 26 మందికి నేడు గ్యాస్ సిలిండర్, స్టవ్, రెగ్యులేటర్, సబ్స్క్రిప్షన్ వోచర్ అన్నింటిని ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రంగ, జమాల్, రమణారావు, బాలిరెడ్డి,గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన ఏపిటిఎఫ్ జిల్లా నాయకులకు అభినందనలు





గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం నూతన జిల్లా ఎ.పి.టి.ఎఫ్ శాఖకు ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికలలో గిద్దలూరు నుండి జిల్లా ప్రధాన కార్యదర్శిగా టి.పాండు రంగ స్వామి, జిల్లా గౌరవాధ్యక్షుడుగా యస్.హెచ్.కబీర్, జిల్లా ఉపాధ్యక్షునిగా ఎస్.వి.శేషు కుమార్, జిల్లా గౌరవ సలహాదారునిగా వై.శ్రీనివాసులు ఏకగ్రీ వంగా ఎన్నికైనందుకు గిద్దలూరు ఏపీటీఎఫ్ శాఖ పక్షన డి.వెంకటేశ్వర్లు, జి.పాండు, డి.వి.పిచ్చయ్య, యం.వి. రమేష్, ఎస్.నూర్ అహ్మద్, బి.దేవసహాయం, ఎస్కె ఖాదర్ వలి తదితరులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ద్వారా విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, నూతన జిల్లాలో ఏపిటీఎఫ్ నిర్మాణం బలోపేతం చేయడానికి బాగా కృషి చేసి పదవులకు వన్నె తేవాలని విజ్ఞప్తి చేశారు.

## పోగొట్టుకున్న ఫోన్లు అందజేత



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండల పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు ఇంకొల్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి 9 మంది కి ఇంకొల్లు ఎస్.ఐ జి.సురేష్ తిరిగి ఫోన్లు అందజేశారు. బాపట్ల ఐటీ కోర్ టీం సహకారంతో ఫిర్యాదు చేసిన వారి ఫోను వివరాలను సేకరించి ఫోన్లను గుర్తించి తిరిగి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ఆలస్యం చేయకుండా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం ద్వారా ఫోన్లను త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్ల భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు. తమ విలువైన మొబైల్ ఫోన్లను తిరిగి పొందిన బాధితులు, ఇందుకు సహకరించిన పోలీస్ శాఖకు ఎస్సై సురేష్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## అద్దంకిలో ఏఆర్ సెంటర్ ప్రారంభం



అద్దంకి, మేజర్‌న్యూస్: దీర్ఘకాలిక రోగం రక్తపోటు, మధు మేహం మాదిరిగా హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ ఉందని, సకాలంలో మందులు ఉపయోగించినట్లయితే ఇతరులకు సోకే శాతం కూడా తగ్గుతుందని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అంకినీడు ప్రసాద్ అన్నారు. అద్దంకి సామాజిక ఆరోగ్యకేంద్రం వద్ద ఏ.ఆర్.టి(యాంటీ రెట్రో వైరల్ థెరపీ) కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషి వల్లనే ఈ కేంద్రం అద్దంకిలో మంజూరు అయిందన్నారు. రాష్ట్రం లో 100 ఐసీటీసీ కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. గతాని కంటే భిన్నంగా మెరుగైన వైద్యసే వలు అందు బాటులో ఉన్నందున జీవితప్ర మాణం పెరిగిందన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సంచార వాహనాన్ని ఏర్పాటు చేశా మని, ప్రస్తుతం 1260మంది పీడితులు మందులు తీసుకుంటున్నారని, మరో వెయ్యి మందికి ఇక్కడి నుంచే సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి కార్యపర్యవేక్షకురాలు డాక్టర్ వాహెలా చౌదరి, ఆసుపత్రి అభివృద్ధిక మిటీ సభ్యులు ధర్మవరపు నాగేశ్వరరావు, కరి సుబ్బారావు, కాకాని అశోక్, ఏ.ఆర్.టి. వైద్యు లు డాక్టర్ సాయి శ్రిత, డాక్టర్ వెంకట కిరణ్, డాక్టర్ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖోఖో జట్టును అభినందించిన ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్‌న్యూస్: జనవరి 10 నుండి 14 వరకు జరిగే నేషనల్ ఖోఖో ఛాంపియన్ సబ్ జూనియర్ పోటీలకు బాపట్ల నియోజకవర్గం నుండి బాలురు ఒక జట్టు, బాలికలు ఒక జట్టు ప్రాతినిథ్యం వహిస్తున్న వారికి రికా వ్యాలీ సంస్థ నుండి జెర్సీలను మంగళవారం బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు గారి చేతులమీదుగా రీకా వ్యాలీ డైరెక్టర్,బాపట్ల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నిజాం అందజేశారు. నేషనల్ ఖోఖో పోటీల్లో పాల్గొనే విద్యార్థులు, విద్యార్థినులు బాగా కష్టపడి ఆటలలో ప్రతిభ చూపించి బాపట్లకు మంచి పేరు తేవాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన అన్నారు.

## పాసు పుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్, తహసీల్దార్



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ముద్రించిన పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం మండలంలోని మన్నేటికోటలో సర్పంచ్ పులివర్తి బసవయ్య నాయుడు, తహశీల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 710 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంగళవారం పంపిణీ చేశారు. రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## ఇలపావులూరులో పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణ

చీమకుర్తి,మేజర్‌న్యూస్: మండలంలోని ఇలపావులూరు రైతు సేవా కేంద్రంలో జిల్లా వనరుల – కేంద్రం ఒంగోలు వారు రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు రెండు రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్సి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ రామ్మోహన్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యతను, దాని ఆవశ్యకతను గురించి పూర్తిగా వివరించారు. అలాగే ఏపీ సీన్ ఎఫ్ సిబ్బంది ద్వారా ద్రవ జీవామృతం తయారు చేసి దానిని వాడటం ద్వారా కలిగే లాభాలను రైతులకు వివరించారు. అలాగే రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న రైతులకు సర్టిఫికెట్లు అందించటం జరిగింది. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు అజోస్పై రిల్లమ్, పాస్ఫో బ్యాక్టీరియా ద్రవరూప జీవన ఎరువులను రైతులకు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎన్ ఎఫ్, ఎన్ఎఫ్ ఎల్, గ్రామ వ్యవసాయ శాఖలు ఏపీ సీఎన్ ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రాజముద్రతో పాసు పుస్తకాల పంపిణీ: పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: భూ వివాదాలకు తావు లేకుండా రైతుకు భూమిపై సంపూర్ణ హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం వెంకటాపురం గ్రామంలో రీసర్వే పూర్తయిన భూములకు సంబంధించిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతినెల 9న రీసర్వే పూర్తయిన గ్రామాల్లో పాసు పుస్తకాల పంపిణీ జరుగుతుందన్నారు. టిడిపి దుబగుంట గ్రామకమిటీ అధ్యక్షులు దయిండే శివశంకర్, తహశీల్దార్ రామచంద్రుని వాసుదేవరావు, నేతలు యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, పాలపర్తి వెంకటేశ్వర్లు, యారవ ప్రసాద్‌రెడ్డి, కొండిశెట్టి రమణయ్య, ఉడుముల ప్రభాకర్ రెడ్డి, పోతురాజు వెంకట్రావు, ఆర్‌ఐ అజయ్‌కుమార్, వీఆర్వో వెంకటస్వామి, సర్వేయర్ పవన్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎర్రంరెడ్డికి అశోక్‌కుమార్ నివాళులు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లలచెరువు గ్రామానికి చెందిన ఎర్రం రెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం గుండెపోటుతో మృతి చెందగా మండల వైసీపీ కన్వీనర్ ఉట్ల నాగేశ్వరరావు ద్వారా విషయం తెలుసుకున్న అద్దంకి వైసీపీ సమన్వయకర్త చింతలపూడి అశోక్ కుమార్ మంగళవారం శ్రీనివాసరెడ్డి మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వైసీపీ కన్వీనర్ ఉట్ల నాగేశ్వరరావు స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.





# పలువురిని పరామర్శించిన మంత్రి గొట్టిపాటి

పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలోని చందలూరు గ్రామంలో పర్యటించి పలువురిని పరామర్శించారు. రాజనాల రాజేశ్వరి క్యాన్సర్ తో మరణించగా మంగళవారం మంత్రి గొట్టిపాటి వారి ఇంటికి వెళ్లి రాజేశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన నాయుడు సుబ్బారావు ఇటీవలే అనారోగ్యంతో మరణించగా మంత్రి వారి నివాసానికి వెళ్లి సుబ్బారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోటపాడు గ్రామంలో వీరగంధం అబ్బయ్య ఇటీవలే అనారోగ్యంతో పరమపదించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావూరి రమేష్, పెంట్యాల రాధాకృష్ణ, మాజీ జెడ్పిటిసి కరి వెంకట సుబ్బారావు , గడ్డం నాగేశ్వరరావు, రావుల సింగరకొండ, కోటి స్వామి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ గ్రామాల నిర్మాణానికి కృషిచేయాలి

### వెలుగు ఏపిఎం లక్ష్మినారాయణ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: వెలుగు సిబ్బంది, గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు,డ్వాక్రా మహిళలు సమన్వయంతో గ్రామాలకు అవసరమైన మౌళిక వసతులు అదేవిధంగా పేదరిక నిర్మూలనకు కృషి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు చేయాలని వెలుగు ఎపియం యం.లక్ష్మినారాయణ సూచించారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో విజన్ బిల్డింగ్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల అభివృద్ధి ప్రణాళికపై రెండవ విడత శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎపియం లక్ష్మనారాయణ, వెలుగు సిసిలు నారాయణమ్మ, మస్తాన్ రెడ్డి,కాశయ్య, సిబ్బంది, విఓఏలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.




# విలువలకు ప్రతిరూపం 'సూర్య' దినపత్రిక

### 'సూర్య' క్యాలెండర్ ఆవిష్కరణలో ఎంపిపి, ఎంపిడిఓ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: విలువలకు ప్రతిరూపం నేటి దినపత్రిక "సూర్య" అని, విలువలతో కూడిన వార్తలతో సమాజానికి దిశ, నిర్దేశం చేస్తుందని, సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, ఎంపీడీవో కే రాఘవేంద్ర పేర్కొన్నారు. చీమకుర్తి మండలపరిషత్ కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, ఎంపీడీవో కే రాఘవేంద్ర, మాట్లాడుతూ సంచలన కథనాలు, సమాజాన్ని చైతన్య పరచే కథనాలు ఎన్నో ప్రచురిస్తూ 'సూర్య' దినపత్రిక ముందుందన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ ప్రయాణాన్ని మార్చుకుంటూ ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను ప్రజలకు 'సూర్య' దినపత్రిక అందిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి సూర్య సీనియర్ రిపోర్టర్ ఎం వి రమణరావు, పమిడి వెంకటేశ్వర్లు, ఇ.సురేష్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఒంగోలు పట్టణ టేబుల్ క్యాలెండర్ – 2026ను ప్రకాశం జిల్లా సంఘం అధ్యక్షులు చిన్న పరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సంఘ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి వరకుమార్, ఒంగోలు పట్టణ అధ్యక్షులు మోటా శ్రీనివాస రావు, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, ఒంగోలు పట్టణ కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, చెంచారావు, ఇదర శ్రీనివాసులు, ఒంగోలు తాలూకా కార్యవర్గ సభ్యులు శ్రీనాథ్‌బాబు, శ్రీవత్సవ నితీష్‌రెడ్డి పాల్గొన్నారు.




## పంట సాగు హక్కు పత్రాన్ని పొందాలి

మద్దిపాడు, మేజర్‌న్యూస్: కవులు రైతులందరూ పంట సాగు హక్కు పత్రాన్ని తప్పనిసరిగా పొందాలని మద్దిపాడు వ్యవసాయ అధికారి జి.స్వర్ణలత తెలిపారు. మద్దిపాడు మండలంలోని రాచవారిపాలెం గ్రామమనందు మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జి స్వర్ణలత మాట్లాడుతూ శనగ పంటను పరిశీలించి కొమ్మసాగుదలకు ఏసీపేట్ ఒనానో యూరియా పిచికారి చేసుకోమని తెలిపారు.ప్రతి పంటను డిజిటల్ ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాల్సిందిగా తద్వారా ప్రభుతందార్వా అందే ప్రతి పథకం అనగా పంటకు మద్దతు ధర, పంటల భీమా, పంటనష్ట పరిహారం మొదలగునవి వర్తిస్తాయని చెప్పారు, కౌలు రైతులందరూ పంటసాగు హక్కు పత్రాన్ని పొందాలని తద్వారా వారు కూడా ఈ క్రాప్ చేయించుకోవచ్చు అని తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో రాచవరపాలెం గ్రామ సర్పంచ్ పురాలశెట్టి నాగమల్లేశ్వరి, గ్రామ రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## ఏరువ మల్లికార్జునరెడ్డికి ఘన సన్మానం

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి గ్రామం వాస్తవ్యులు ఏరువ. మల్లికార్జునరెడ్డి దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అభిమానులకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలందరికీ అనేక సేవలు చేశారు. ఆయన చేసిన సేవలను గుర్తించి తెలుగుదేశ ప్రభుత్వము జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఉపాధ్యక్ష పదవికి ప్రమాణస్వీకారం ఇటీవల చేశారు. ఈ సందర్భంగా యడవల్లి గ్రామంలో, గ్రామపంచాయతీ మాజీ సర్పంచి యక్కంటి పోలిరెడ్డి, గుండారెడ్డి విష్ణురెడ్డి దేశంపార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు అభిమానులు అందరు ఏరువ.మల్లికార్జునరెడ్డికి పూలమాలతో శాలువలతో ఘనంగా సోమవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపినాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి. వెంకట మోహన మురళి, వల్లపునేని కాశయ్య, కొప్పుల సుబ్బారెడ్డి, ఎస్కే మంజూరు, గుండారెడ్డి.వెంగల్ రెడ్డి, గాలి తాతి రెడ్డి, చంటి, కర్రేవుల రాజేంద్ర, శివారెడ్డి, కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, జనసేన నాయకులు గుర్రాల ప్రసాద్, టిడిపి కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్ల మరియు నల్లగుంట్ల గూడెం గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామంలో సాగు చేసిన మొక్క జొన్న పంటను సందర్శించి రైతులకు ఎరువుల యాజమాన్యం, నానో యూరియా, నానో డిఏపిఉపయోగం, సూక్ష్మ పోషకాల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. రబీ కాలంలో సాగు చేసిన ప్రతి పంట ను ఈ పంట డిజిటల్ క్రాప్ సర్వే గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు చేపించు కోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఈఈ ఓ.పార్వతి బాయి, రైతులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌గా బి.రామానాయుడు బాధ్యతలు




కొత్తపట్నం, మేజర్ న్యూస్: మండల తహసిల్దారు గా బి. రామానాయుడు పదవి బాధ్యతలు చేపట్టారు. మంగళ వారం మండల తాసిల్దార్ కార్యాలయంలో ఎఫ్ఎసి తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. 16 జూలై 2025న కొత్తపట్నం డిప్యూటీ తాసిల్దారుగా రావడం జరిగింది. అయితే ఇటీవల ఒంగోలు డిప్యూటీ తాసిల్దారుగా ఇన్చార్జి బాధ్యతలు వ్యవహరించారు. ఇప్పటి వరకు మండల తాసిల్దారుగా పనిచేసిన కే. శాంతి బదిలీ కావడంతో ఆమె స్థానంలో ఎఫ్ఎసి తాసిల్దారుగా నియమితులయ్యారు.



## బీచ్‌ల వద్ద భద్రతపై హెూం మంత్రితో చర్చించిన ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: ఏపీ సెక్రటేరియట్‌లో మంగళవారం హెూం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనితను చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీరాల నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాల ప్రగతి, ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు.అలాగే ఓడరేవు, రామాపురం బీచ్‌లలో పర్యాటకుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో వారి భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ బీచ్ ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ సిబ్బందిని కేటాయించాలని కోరారు. ఈ అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



## బీసీ భవన నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గం బీసి కుటుంబ సభ్యులందరూ కలిసి నియోజకవర్గ శాసనసభ్యులు మత్తుమల అశోక్ రెడ్డిని కలిసి భవనం కోసం బాధ్యత తీసుకొని 30 లక్షల రూపాయలు శాంక్షన్ చేయించినందుకు గాను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి శ్వేత , 139 కులాల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓ వెంకటయ్య యాదవ్ డాక్టర్ జే.వి నారాయణ, గిద్దలూరు విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు బంగారు శ్రీనివా సాచారి ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం అధ్యక్షులు జం గాల బాలయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శి కడిదం శ్రీని వాస్ యాదవ్ గిద్దలూరు మండల బీసీ సంక్షమ సంఘం అధ్యక్షుడు అద్దంకి మధుసూదనారావు, నల్లగట్ల వీర బ్రహ్మచారి, నందవరం పాండు ఆచారి, పాలక వీటి బాలా చెన్నయ్య, పి.గంగయ్య, పీరయ్య యాదవ్, అలసందల పల్లె పాండు సుండి వెంకటరమణ, సుండి వెంకటరమణ, దగ్గుబాటి శేఖర్, బీసీ సంఘాల సభ్యులందరూ పాల్గొన్నారు.



## పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని ఇరసల గుండం, నాగంపల్లి గ్రామాలలో మీ భూమి మీ హక్కు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు చెందిన భూముల పాస్ పుస్తకాలపై జగన్ రెడ్డి బొమ్మ ముద్రించారని చివరకు సరిహద్దు రాళ్ల మీద కూడా జగన్ ముద్రించారని దీనితో రైతులు అబధరతా భావంతో కూడుకొని ఉన్నారని దాన్ని సరి చేయడానికి ప్రభుత్వ రాజ మిత్రతో ఇప్పుడు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కొనకటమెట్ల మండలంలో దీనితో మూడు వేల కోట్ల రూపాయలు పెట్టుబడి రిలయ సంస్థ పెడుతుందని అన్నారు.

# అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

- ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



కంభం, మేజర్‌న్యూస్: కంభం గురుకుల పాఠశాలలో మంగళవారం శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆగస్మికతనికి నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని గిద్దలూరు శాసనసభ్యులు ముతుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కంభం పట్టణంలోని అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని పలు విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు తరగతి గదుల్లోకి వెళ్లి బోధనా పద్ధతులను, గదుల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి, పాఠశాలలో అందుతున్న విద్యా ప్రమాణాలు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. చదువు పై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి భోజనం చేశారు. మెనూ ప్రకారం పోషకాహారం అందిస్తున్నారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజనం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, నాణ్యమైన బియ్యం, కూరగాయలను వాడాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మధురవాణి, బోధన సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాల ఏర్పాటుతో కొత్తశోభ: ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల మేజర్ న్యూస్: చారిత్రక నగరంగా బాపట్లను తీర్చిదిద్దుతామని వెల్లడి.బాపట్ల పట్టణాన్ని ఒక చారిత్రక సుందర నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, ప్రధాన కూడళ్లలో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. మంగళవారం ఆయన బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, పట్టణ సి.ఐ రాంబాబు, మున్సిపల్, రెవెన్యూ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పట్టణంలోని ప్రధాన రహదారుల్లో పర్యటించి, విగ్రహాల ఏర్పాటుకు అనువైన స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎమ్మెల్యే పట్టణంలోని అతి ముఖ్యమైన గడియార స్తంభం (క్లాక్ టవర్) సెంటర్, పాత బస్టాండ్, చిలురోడ్ (చీరాల రోడ్డు) కూడళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యనికి గురైన పట్టణ సుందరీకరణ పనులకు ఇప్పుడు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. విగ్రహాల ఏర్పాటు వల్ల వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, రహదారి వెడల్పును దృష్టిలో ఉంచుకుని జంక్షన్లను రీ-డిజైన్ చేయాలని ఆదేశించారు. విగ్రహాల చుట్టూ గ్రీనరీ (మొక్కలు), అత్యాధునిక విద్యుత్ దీపాలు పట్టణవాసులు కూర్చునేలా చిన్నపాటి ప్లాట్‌ఫారమ్‌లను నిర్మించాలని సూచించారు. కేవలం విగ్రహాల ఏర్పాటుతోనే కాకుండా, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ఫుట్‌పాత్‌ల నిర్మాణం ద్వారా మెయిన్ రోడ్డుకు సరికొత్త రూపు తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్‌కు దిశానిర్దేశం చేశారు.(మన చరిత్రను, సంస్కృతిని కాపాడిన మహనీయుల విగ్రహాలను పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేయడం ద్వారా నేటి యువతకు వారి ఆశయాలను గుర్తు చేసినట్లవుతుంది. బాపట్ల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, అధికారులు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యసేవలే లక్ష్యం: ఎమ్మెల్యే





వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ప్రభుత్వ వైద్యశాలల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనందబాబు తెలియజేశారు. మంగళవారం వేమూరులో సామాజిక ఆరోగ్య కేంద్రం 30 పడకల ఇన్ పేషెంట్ బ్లాకు ఆయన ప్రారంభించారు. సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జరీనా ఫర్విన్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ లకు దీటుగా ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు అత్యాధునిక పరికరాలు వసతులు కల్పించి పేదలకు వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.గత ప్రభుత్వాలలో వైద్య ఆరోగ్య రంగాన్ని విచ్ఛిన్నం చేశారని తిరిగి సరి చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీలు నిర్మాణం చేయకుండా అలసత్వం చేసిన గత ప్రభుత్వం పిపిపి విధానం ద్వారా ప్రభుత్వ మెడికల్ కాలేజీల పునర్ నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటుంటే,జగన్ రెడ్డి నానా యాగి చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని గుర్తు చేశారు.ప్రభుత్వ వైద్యశాలలో సిబ్బంది సేవాభావంతో పనిచేయాలని ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వ వైద్యశాలలో శానిటేషన్ సక్రమంగా అమలు చేయాలని సూచించారు.ప్రైవేటు వైద్యశాలలో వైద్యం ఎలా ఉన్నా చూసేందుకు మాత్రం మంచిగా ఉంటుందని అదే రీతిలో అధికంగా డబ్బు కూడా ఖర్చు అవుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణకుమారి,డిఆర్ఓ గంగాధర్ గౌడ్,డి సి హెచ్ ఓ పద్మావతి, టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,వేమూరు పిఎసిఎస్ అధ్యక్షులు ఉసా రాజేష్, హాస్పిటల్ కమిటీ సభ్యులు నరహరి ప్రసాద్,తహసిల్దార్ సుశీల,ఎంపీడీవో రవికుమార్,వివిధ శాఖల అధికారులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రామేశ్వరంలోని రామనాథస్వామిని దర్శించుకున్న ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్



బాపట్ల, మేజర్‌న్యూస్: రామేశ్వరం కేంద్ర హెూం వ్యవహారాల పార్లమెంటరీ స్థాయి కమిటీ సమావేశం కోసం వెళ్ళిన లోక్ సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ మంగళవారం తమిళనాడులోని పవిత్ర పుణ్యక్షత్రం రామేశ్వరాన్ని సందర్శించారు.పార్లమెంటరీ కమిటీ సభ్యులతో కలిసి ఆయన శ్రీ రామనాథస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ సాదర స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు.అనంతరం భారత సరిహద్దు ప్రాంతమైన అరిచల్ మునై పాయింట్‌ను ఎంపీ సందర్శించారు. బంగాళాఖాతం, హిందూ మహాసముద్రం కలిసే ఈ సంగమ ప్రాంతంలో భద్రతా పరమైన అంశాలను, తీరప్రాంత మౌలిక సదుపాయాలను కమిటీ సభ్యులు గమనించారు.

## రోటరీ క్లబ్ గవర్నర్‌గా శివరామకృష్ణ ప్రసాద్



పర్చూరు మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ జిల్లా 3150. 2028- 2029 సంవత్సరానికి పర్చూరు కు. చెందిన కొల్లా శివరామకృష్ణ ప్రసాద్. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం బి.ఆర్ రోటరీ భవనంలో జరిగిన సమావేశంలో. రోటరీ సభ్యులు శివరామకృష్ణ ప్రసాద్ ను శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు . రూరల్ పంచాయతీ క్లబ్ నుండి. గవర్నర్ స్థాయికి చేరుకోవడం ఆనందంగా ఉందని. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు పంపి సదానంద రెడ్డి. నాగు బైరు శ్రీనివాసరావు పాబోలు ఉదయ్ భాస్కర్, భవనం రాజగోపాల్ రెడ్డి , కోమటి అంజినేయులు కొల్లా నరేంద్ర పాల్గొన్నారు.

# పరిశుభ్రతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు

## నూతన ఎలక్ట్రికల్ చెత్త సేకరణ ఆటో ప్రారంభోత్సంలో ఎమ్మెల్యే ముత్తుముల

కంభం, మేజర్‌న్యూస్: కంభం పంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచే దిశగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన నూతన ఎలక్ట్రికల్ చెత్త సేకరణ ఆటోను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రిబ్బన్ కట్‌చేసి వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి ఇంటి నుండి చెత్తను సక్రమంగా సేకరించేందుకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని



ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన గోదాసు, నాయకులు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మంగళవారం ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు,ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని మండలంలోని డిజిపేట గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నేత,మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచ్ గోదాసుజయరాములు అధ్వర్యంలో టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా పార్లమెంట్ టిడిపి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి అనంతరం డీజీపేట గ్రామంలో గ్రామపెద్దల సహకారంతో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలకు తప్పనిసరిగా రావాలని కోరుతూ ఎమ్మెల్యేకు సంబరాలకు సంబందించిన కరపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా సంక్రాంతి సంబరాలను టిడిపి కూటమి శ్రేణులు ఆనందంగా పండుగ వాతావరణంలో సమన్వయంతో జరువుకోవాలని తప్పనిసరిగా వస్తానని నిర్వాహకులకు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్ర



మంలో ఎమ్మెల్యే ఉగ్రను కలిసినవారిలో గోదాసు జయరాములు, నన్నసాని మహాలక్ష్మయ్య, జి.వెంకటేశ్వర్లు (టీచర్) డాక్టర్ దుద్దేల కేశవరావు, షేక్ అబ్దుల్, యేసురత్నం, వి.శ్రీనివాసులు, అన్నెబోయిన తిరపతయ్య, సుబ్బయ్య, మల్లికార్జున, బాలకొండయ్య, పలువురు స్థానికులు ఉన్నారు.

# వైభవంగా అవదూత రామయోగి తిరునాళ్లు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో ఎండూరు వారి గ్రామ పంచాయతీలో అవధూత శ్రీ రామ యోగి తిరుణాల మహెూత్సవం వైభవంగా జరిగింది ఈ సందర్భంగా రామయోగి ఉత్సవకార్యక్రమ నిర్వాహకులు గ్రామ పెద్దలు కలిసి స్వామివారిని దర్శించ వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం కురిచేడు మండలం పొట్లపాడు గ్రామంలో కూడా రామయోగిస్వామివారు వెలసిన మొదటి గ్రామం కావడం చేత అక్కడ పూర్వం నుండి మొదటగా పొట్లపాడు గ్రామంలోని వైభవంగా అవధూత రామ యోగి

## విద్యుత్ ప్రభలపై ప్రసంగిస్తున్న టిడిపి ఇంచార్జ ఎరిక్షన్‌బాబు

తిరుణాల మహెూత్సవం వైభవంగా నిర్వహిస్తుంటారు ఇదే క్రమంలో త్రిపురాంతకం మండలంలోని ఎండూరు వారి పాలెం. సోమేపల్లి గ్రామాల్లో సోమవారం ఉదయం నుండి అవధూత రామయ్య స్వామివారికి నియమాలతో ఉపవాసాలతో పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. దర్శించిన భక్తులకు అన్నదాన కార్యక్రమం జరుగుతుంది ఎండురివారిపాలెంలో ఆర్యవైశ్య సామాజిక వర్గాల వారు అన్నదాన ప్రసాదం కార్యక్రమాన్ని ఆసామాజిక వర్గానికి మరికొందరికి తిరుణాల సందర్భంగా పంపిణీ చేశారు. తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యుత్తు ప్రభపై ఎర్రగొండపాలెం నియోజక వర్గ ఇన్చార్జి ఎరిక్షన్‌బాబు విద్యుత్తు పైకి ఆహ్వానితుగా వేదిక ఎక్కి మాట్లాడుతూ నియోజకవర్గంలో వైకాపా పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి అనవసరంగా మాట్లాడటం తప్పితే తాము చేపట్టేఅభివృద్ధి గురించి అనవసరంగా మాట్లాడుతున్నాడని ఈ విషయంలో తాము కూడా మాట్లాడగలమని విద్యుత్తు ప్రభ పై తొడగొట్టి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు దొరకకుండా త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి అస్సాన్ ఆధ్వర్యంలో ఎస్సై శివ బసవరాజ్ తన సిబ్బందిని నియమించి భద్రత ఏర్పాట్లను సవ్యంగా నిర్వహించారు.



## జ్యోతిభాపూలే భవనానికి స్థలం కేటాయించాలి

### కలెక్టర్‌ను కోరిన బీసీ సంక్షేమ సంఘం బృందం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులో జ్యోతిభాపూలే భవనానికి స్థలాన్ని కేటాయించాలని ఏపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరావు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును కోరారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా నాయకులతో మర్యాదపూర్వంగా కలిశారు. సమస్యను వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. 2016సంవత్సరంలో 2 ఎకరముల విస్తీర్ణంలో రూ 5 కోట్ల రూపాయలతో మహాత్మా జ్యోతిభాపూలే భవనాన్ని ఏర్పాటు చేయమని అప్పటి ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. కొన్ని జిల్లాల్లో స్థలములు కేటాయించి భవనములను నిర్మించియున్నారు. జిల్లా కేంద్రం ఒంగోలులో ఎక్కడ స్థలం కాని నిధులు గాని కేటాయించలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. బిసి భవనములను కూడా ఏర్పాటు చేయమని అభ్యర్ధించారు. స్పందించిన కలెక్టర్ తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘ నాయకులు, ఎపి బిసి స్టడీ సర్కిల్ ఉద్యోగుల సంక్షమ సంఘం అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు బలగాని ఆంజనేయులు, బిసి స్టడీ సర్కిల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ని కలిసిన మాల ఉద్యోగులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మున్సిపల్ కమిషనర్ రమణబాబుని మర్యాద పూర్వకంగా కలిసిన మాల ఉద్యోగులు మాల మహానాడు అధ్యక్షులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించడం జరిగినది. కార్యక్రమంలో మాల ఉద్యోగుల జేఏసీ జి. శామ్యూల్ రాజ్, పి. కృపా రక్షణ్, టెంట్ హౌస్ దాస్, లొక్కు రమేష్, యం.నెమలిగుండం, జె.యెహెూన్ రాజ్, సిహెచ్ రాబర్ట్, బి.కృష్ణ, యం.యేసు రత్నం, జి.ఓబుల్, యం.సునీల్, ఎం.సురేష్, ఎం.శ్రీకాంత్, ప్రసాద్, డాక్టర్ పల్లె ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేసిన తహసీల్దార్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చిలకపాడులో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో రైతులకు రీసర్వే చేసి తదుపరి ప్రభుత్వ రాజముద్రలతో నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను సంతనూతలపాడు తాహసిల్దార్ ఎస్.ఎల్.నారాయణ రెడ్డి, చిలకపాడు సర్పంచ్ బొలినేని కోమలి మధుసూదన్ రావు తదితరులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని చిలకపాడు విఆర్ఓ. హనుమంత రావు పర్యవేక్షంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్ బెజవాడ బ్రహ్మేంద్ర, సచివాలయం సిబ్బంది, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బహిరంగ ప్రజా వేదిక

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో 7వ తేది బుధవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై బహిరంగ ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కే రాఘవేంద్ర తెలిపారు. చీమకుర్తి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో 1-4-2024 నుండి 31-3-2025 వరకు మధ్య కాలంలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందం 20-11-25 నుండి 31-12-2025 వరకు తనిఖీ నిర్వహించిన ఆయా గ్రామ పంచాయతీలలో తనిఖీ బృందం గుర్తించిన అంశాలపై 7వ తేదీ బహిరంగ ప్రజా వేదిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# మార్కాపురంలో జఠిలమవుతున్న ట్రాఫిక్ సమస్య

## ట్రాఫిక్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలి
## ఎస్పీకి వినతిపత్రం ఇచ్చిన బీజేపీ నేత డాక్టర్ ఏలూరి



సూర్య ప్రతినిధి మార్కాపురం: జిల్లా కేంద్రంగా ఉన్న మార్కాపురం పట్టణంలో రోజు రోజుకు తీవ్రతరమవుతున్న ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఇన్‌చార్జి ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా మారిన నేపద్యంలో మార్కాపురం పట్టణంలో ట్రాఫిక్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల, ముఖ్యంగా టూ వీలర్‌ల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారులు, బస్టాండ్ ప్రాంతం, మార్కెట్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల వేళల్లో మరియు కార్యాలయ సమయాల్లో ట్రాఫిక్ జామ్ సమస్య మరింత తీవ్రమవుతోందన్నారు. అలాగే వివిధ పనులపై నిత్యం వందల సంఖ్యలో చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి పట్టణానికి రాక పోకలు సాగిస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బంది నియామకం, సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు, వన్‌వే విధానం అమలు, అక్రమ పార్కింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో సూచించారు. ఈ సందర్భంలో ఎస్పీతోపాటు మార్కాపురం డీఎస్పీ డాక్టర్. నాగరాజు కూడా ఉన్నారు. కాగా ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి సతీష్, తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ సాంస్కృతిక సారధి అధ్యక్షురాలు జి.వెన్నెల గద్దర్‌ని కలసిన బొట్ల రామారావు

ఒంగోలు, మేజర్‌న్యూస్:

తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి అధ్యక్షురాలు డాక్టర్ జి.వెన్నెల గద్దర్‌ని అఖిలభారత యాదవ మహాసభ శతాబ్ది ఉత్సవాల రాష్ట్ర అధ్యక్షులు బొట్లా రామారావు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక భవనంలో అఖిల భారత యాదవ మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శతాబ్ది ఉత్సవాల అధ్యక్షులు బొట్లా రామారావు, స్వర్గీయ ప్రజా యుద్ధ నౌక గద్దర్ కుమార్తె, ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి అధ్యక్షురాలు డాక్టర్ జి. వెన్నెల గద్దర్‌ని కలిసి సందర్భంగా పలు సాంస్కృతిక, సాంఘిక, సామాజిక, అంశాల గురించి చర్చించుకున్నట్లు రామారావు పేర్కొన్నారు.



## పారదర్శకంగా రెవెన్యూ సేవలు: తహసీల్దార్



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: ప్రజలకు పారదర్శకంగా రెవెన్యూ సేవలను అందజేస్తున్నట్లు తహసీల్దార్ ప్రవీణ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మండలంలోని మద్దిరాలపాడు గ్రామంలో రైతులకు నూతన పట్టాదారు. పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. రాజముద్రతో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. రీసర్వే జరిగిన గ్రామాల్లో రైతలకు భూముల పూర్తి వివరాలు, మ్యాపులతో పాటు పుస్తకాలను ముద్రించి ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. ఇక రెవెన్యూ సమస్యలు ఉంటే రెవెన్యూ క్లీనిక్ ల ద్వారా పరిష్కరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ వీఆర్వో, సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులకు అండగా విశ్వకర్మ సిద్దు సేవ ట్రస్ట్



పంగులూరు, మేజర్‌న్యూస్: పంగులూరు సి.కే.ఎస్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు సిద్దు కోటేశ్వరావు గారి జ్ఞాపకార్థం సంక్రాంతి కానుకగా ఇరవై ఐదు కేజీల రైస్ ను శ్రీ విశ్వకర్మ సిద్దు సేవా ట్రస్టు చైర్మన్ సిద్దు వెంకట సుబ్బారావు అందజేశారు. గతంలో ఎన్నో సందర్భాల్లో వృద్ధాశ్రమంలో అన్నదానం, దుప్పట్ల పంపిణీ లాంటి పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ మెరుగైన సేవలు అందించడమే తన జీవిత లక్ష్యమని అన్నారు. విశ్వకర్మ సిద్ధు సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు తెలిపారు.

## పట్టణ ప్రాంతాల్లో మెరుగైన వసతులు కల్పించాలి




**మొదటి పేజీ తరువాయి** వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి డిఆర్డిఎ, మెప్మా, జిఎస్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ తదితర శాఖల ద్వారా అమలు జరుగుచున్న కార్యక్రమాల పురోగతిపై సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్నీ మున్సిపల్ ప్రాంతాల్లోని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణ, మురుగుకాలువల పూడికతీత, మంచినీటి సరఫరా వంటి సేవలపై మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు మున్సిపాలిటీల ఆదాయం పెరిగేలా వినూత్నమైన ఆలోచనలతో ముందుకు పోవాలన్నారు. పార్కులను అభివృద్ధి చేయడం, జీవనోపాధి మెరుగయ్యేలా యూనిట్స్‌ను మంజూరు చేయడం, స్మార్ట్ స్ట్రీట్స్‌ను ఏర్పాటుచేయడం, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి బ్యాంక్ లింకేజి మంజూరు వంటి కార్యక్రమాలను నిర్దిష్టమైన ప్రణాళికలతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. సంక్షమ హాస్టల్స్ ను మండల అధికారులు తరచూ సందర్శించి నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఎంపిడిఓలను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, సిపిఓ సుధాకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ సీఇఓ చిరంజీవి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసఫ్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షమశాఖ అధికారి లక్ష్మనాయక్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# జిల్లాలో రెవెన్యూ క్లీనిక్‌ను పటిష్టంగా అమలు చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో వాటర్ రిసోర్స్ శాఖ స్పెషల్ సిఎస్‌డి సాయిప్రసాద్ ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వాటర్ రిసోర్స్ డిపార్ట్మెంట్ స్పెషల్ సిఎస్‌డి సాయి ప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. విజయవాడ సీసీఎల్‌ఏ కార్యాలయం నుంచి మంగళవారం రెవెన్యూ క్లినిక్స్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, మ్యుటేషన్లు, ల్యాండ్ క్లాసిఫికేషన్, జీరో నంబర్ ఖాతాలు, జీరో ఫ్లెంట్ ఖాతాలు, జాయింట్ ఎల్పిఎంలు, రీ సర్వే, వెబ్ల్యాండ్ పోర్టింగ్, వాటర్ ట్యాక్స్, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీసీఎల్‌ఏ స్పెషల్ సిఎస్ జయలక్ష్మతో కలిసి స్పెషల్ సిఎస్ సాయిప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలను ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.






సమస్య పరిష్కారం కాని యెడల ఎందువలన సమస్య పరిష్కారం కాలేదో సంబంధిత అర్జీదారునికి అర్ధమైలా వివరించేలా చూడాలన్నారు. జిల్లాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం పటిష్టంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ద చూపాలన్నారు. రెవిన్యూ దస్త్రాల డిజిటలైజేషన్ ప్రక్రియ, రీ సర్వే, ఆర్ఓఆర్ పట్టాల సమస్యల పరిష్కారం, ఐవిఆర్ ఎస్ ద్వారా ప్రజల నుంచి వస్తున్న స్పందన, అభిప్రాయాలు అనుకూలంగా ఉండేలా అధికారులు పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఒంగోలు జిల్లా క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ డిడి గౌస్ భాషా, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార పిచ్చితోనే పాసు పుస్తకాలపై జగన్ ఫొటో

**మొదటి పేజీ తరువాయి** తెలిపారు.

ఇచ్చిన హామీ నెరవేర్చిన మంత్రి గొట్టిపాటి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సందర్భంగా గతంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ చందలూరు పాఠశాలను సందర్శించారు. ఆ సమయంలో మధ్యాహ్న భోజనం బయట ఆవరణలో కూర్చొని తినడం ఇబ్బందిగా ఉందని విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. భోజనం కోసం ప్రత్యేక డైనింగ్ హాలు ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థుల అభ్యర్థనకు స్పందించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ డైనింగ్ హాలు నిర్మాణానికి రూ. 35 లక్షలు కేటాయించి, పనులు ప్రారంభింపజేశారు. నేడు చందలూరు పర్యటనలో భాగంగా జడ్పీ హైస్కూల్‌లో నిర్మించిన భోజనశాలను ఆయన ప్రారంభించారు.

**విద్యార్థులకు 373 సైకిళ్లు పంపిణీ**

రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు





అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. అలాగే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను కూడా కూటమి ప్రభుత్వం ఇటీవల మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేసిందని పేర్కొన్నారు. జే.పంగలూరు మండలం చందలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ లేక్ డిస్ట్రిక్ట్ మెయినాబాద్, అసిస్ట్, ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థల ఆర్థిక సహకారంతో మొత్తం 373 మంది విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. ఇప్పటి వరకు సీఎస్ఆర్ నిధుల ద్వారా ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ సుమారు 600కు పైగా సైకిళ్లను విద్యార్థులకు అందించినట్లు తెలిపారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: రైతులకు మేలు చేసే ప్రభుత్వం మాది అని, రైతుల శ్రేయస్సుకు పాటుపడుతుందని వైసీపీ నాయకులు ప్రభుత్వం పై చేస్తున్న విమర్శలు మానుకోవాలని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఇరసల గుండం, నాగంపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన మీ భూమి మీ కోసం సభలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు ఓర్వలేక వైసిపి నాయకులు విమర్శలు చేస్తున్నార న్నారు. సిఎం చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మార్కాపురం జిల్లా చేసి నిరూపించారన్నారు.వైసిపి నాయకులు జిల్లా ఏర్పాటుపై హేళన చేయడం సరికాద న్నారు. ప్రజలకు చేరువుగా పాల అందించే కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. రిలయన్స్ కంపెనీ ద్వారా 3000మంది నిరుద్యోగులకు మండలంలో ఉపాధి లభిస్తుంది అన్నారు. ఇరుసల గుండం గ్రామానికి సాగర్ నీరు, ఎస్సీలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని మాజీ టిడిపి మండల కన్వీనర్ వరికూటి రామిరెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే కందుల సానుకూలంగా స్పందించారు. తాసిల్దార్ సురేష్‌కు అనువైన భూములను గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పొదిలి ఎఎంసి చైర్మన్ సయ్యద్ ఇమాంస,




తాసిల్దార్ ఏ సురేష్,ఏవో ప్రకాష్ రావు, సర్పంచులు గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, పేరికే సుఖదేవ్, టిడిపి ప్రముఖ న్యాయవాది ఉడుములు లక్ష్మిరెడ్డి ,మాజీ టిడిపి కన్వీనర్ కనకం నరసింహారావు, వెలు గొండ ఆలయ ఉత్సవకమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కే నాసరయ్య, మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, నాయకులు ముప్వా కాటంరాజు, మండల టిడిపి ఉపాధ్యక్షులు కోనంకి సాల్మన్,డి బలరామిరెడ్డి, బి కృష్ణారెడ్డి, టిడిపి యువ నాయకులు సానికొమ్ము హర్షవర్ధన్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాసరావు, నాగంపల్లిలో జరిగిన సభలో చినారి కట్ల సింగిల్ విండో అధ్యక్షులు సానికొమ్ము వెంకటే శ్వర్ రెడ్డి, మండల మాజీ కన్వీనర్ తాతీరెడ్డి వెంకటే శ్వర రెడ్డి వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం కొత్త పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పంపిణీ చేశారు.

## 'మీ భూమి - మీ హక్కు' కూటమి ఆశయం

**మొదటి పేజీ తరువాయి** అందజేయడం జరుగుతుందనీ, రీసర్వే పూర్తయిన గ్రామాల్లో కొత్త పట్టాదార్ పాస్‌పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గ్రామ సభలు నిర్వహించి రైతులకు పాస్ పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. పాస్ పుస్తకాలు తీసుకునే టప్పుడు పొలము ఎంత ఉంది సర్వే నెంబర్ కరెక్ట్‌గా ఉందా లేదా బార్ కోడ్ ఈసి ఏమన్నా తప్పులు ఉన్నాయా లేవా అని రైతులు సరిచేసుకోవాల న్నారు. ఒకే ఇంట్లో ఇద్దరు అన్నదమ్ములు ఎవరు వారు పొలం పంచుకోవాలనుకుంటే రెవెన్యూ అధికారుల దగ్గర పరిష్కరించుకోవాలని అన్నారు. పాస్ పుస్తకాలు తీసుకునే సమయంలో వేలిముద్ర వేయడం తప్పనిసరి అని పాత భూహక్కు పత్రాలను సంబంధిత విఆర్వోలకు తిరిగి అందజేయాలన్నారు. గ్రామాలలో మేజర్ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులు వచ్చినప్పుడు రైతులందరూ వాళ్లకు సహకరించి పరిష్కరించుకోవాలని అన్నారు. భూ వివాదాలులేకుండా స్పష్టమైన భూ హక్కులు కల్పించడమే ఓటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రతి నెల 9వ తేదీన రి సర్వే పూర్తయిన గ్రామాలలో కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమ జరుగుతుందన్నారు. పండగ వస్తుంది కాబట్టి ఇల్లును శుభ్రం చేసుకున్నట్టే మన గ్రామాన్ని కూడా శుభ్రం చేసుకోవాలని గ్రామాల్లో సిసి రోడ్లు అన్ని వేశామని 8 గ్రామాలు పెండింగ్లో ఉన్నాయని త్వరలో పూర్తిచేస్తామన్నారు. 2014లో ఏ విధంగా అయితే చేసామో ఇప్పుడు కూడా ఆ విధంగానే చేయడం జరుగుతుందన్నారు.

# పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో ఎరిక్షన్‌బాబు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రైతుల భూ సంబంధమైన పట్టాదారు పాస్ పుస్తకాలు గత ప్రభుత్వం స్వార్ధపూరితంగా వ్యక్తుల ఫోటోలను రైతు పట్టాదారు పాస్ పుస్తకాలపై ముద్రించి రైతుల ప్రయోజనాలకు ఇబ్బంది కలిగించే విధంగా ఉన్న చట్టాన్ని రద్దుచేసి నూతనంగా ప్రభుత్వ రాజముద్రతో రైతు పట్టాదారు పాస్ పుస్తకాలను ముద్రించి మంగళవారం పంపిణీ చేశారు. మండలం లోని కంకణాలపల్లె గ్రామంలో ఎర్రగొండ పాలెం అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో రైతు పట్టాదారు పాస్ పుస్తకాలను రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి రైతులకు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో రైతులకు న్యాయం చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని ఈ క్రమంలోనే మొట్టమొదటిసారిగా గత ప్రభుత్వంలో రైతు పట్టాదారు పాస్ పుస్తకాలపై వ్యక్తుల ఫోటోలను ముద్రించి పంపిణీ చేసిన వైనాన్ని గుర్తుచేసి ఆ విధానాన్ని రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రలతో పట్టాదారు పాస్ పుస్తకాలను ముదిరించి రైతులకు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. మండలంలో కంకణాలపల్లి గ్రామంలో 24 26 పాస్ పుస్తకాలు, మిరియంపల్లిలో 571, దువ్వలి లో 322, రామసముద్రం అలియాస్ మాధవాని పల్లె 150 రైతు పడ్డదారు పాసు పుస్తకము లను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఈ క్రమంలోనే కంకణాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో రైతులకు అందజేశామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల రెవెన్యూ తాసిల్దార్ చీరాల కృష్ణమోహన్ డిప్యూటీ తాసిల్దార్ కిరణ్, ఆర్ఐ శ్రీనివాసులు వీఆర్వో తదితరులు పాల్గొన్నారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మేకల వలరాజు యాదవ్, రైతు సొసైటీ అధ్యక్షులు గుప్త వెంకటనారాయణ, నాగార్జున సాగర్ కాలువ డిస్ట్రిబ్యూట్ కమిటీ చైర్మన్ దేవినేని చలమయ్య, గ్రామ సర్పంచి, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి సహకార సంఘాల ఉద్యోగుల ధర్నా

నగరం, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా సహకార సంఘ ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో భాగంగా స్థానిక జిడిసిసి బ్యాంకు వద్ద చెరుకుపల్లి, నగరం మండలాల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. మంగళవారం రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు సహకార సంఘ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన కార్యక్రమంలో పలువురు సీఈఓలు మాట్లాడుతూ గ్రాట్యుటీ చట్టం, జీఓ 36 వెంటనే అమలు చేయాలని, గత సంవత్సరం నవంబరు నుంచి సహకార ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసనలు, ధర్నాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి స్పందన కన్పించటంలేదన్నారు. 2019వ సంవత్సరం తర్వాత ఆయా సంఘాల్లో చేరిన సిబ్బందిని వెంటకే రెగ్యులర్ చేయాలని, ప్రతి ఉద్యోగికీ 5 లక్షల ఆరోగ్య భీమా కల్పించాలని, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల ఉద్యోగులు కూరేటి సుందరరామయ్య, పులి లక్ష్మణరావు, నాని, బొర్రా శ్రీనివాసరావు, రాము, పృథ్వీ పాల్గొన్నారు.



## పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్ :రైతులు తమభూములకు సంభందించి శాశ్వత భూహక్కు కలిగి భూముల సంరక్షణకు రీసర్వేను పరిశీలించి సవరణలు చేసి రాష్ట్రప్రభుత్వం రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్నట్లు మండల తహశీల్దార్ వి.ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని కోమటిగుంట్ల రెవెన్యూ గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్, పలువురు నాయకులు మాట్లాడుతూ పాసుపుస్తకాలలో రైతుల భూములకు సంభందించి ఏవైనా లోపాలుంటే తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.ప్రసాద్, విఆర్వో విష్ణు,రెవెన్యూ సిబ్బంది, నాయకులు ముప్పాళ్ల వసంతరాజు(సర్పంచ్)పి.గురుకృష్ణ, వీరాంజనేయులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## రాజముద్రతో పాసు పుస్తకాలు పంపిణీ



కొమరోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజముద్రలతో పట్టాదార్ పాస్ పుస్తకాలను కొమరోలు మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో స్థానిక తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మ మంగళవారం నాడు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తాసిల్దార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రి సర్వే నిర్వహించి, రాజకీయ పార్టీల బొమ్మలు, పేర్లు, గుర్తులతో భూహక్కు పత్రాలను పంపిణీ చేయడం జరిగిందని, సదరు భూహక్కు పత్రాల స్థానంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వాటిని వినియోగించకుండా ఉండేలా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజముద్రతో కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలను ముద్రించి, మీ భూమి మీ హక్కు నినాదంతో రీ సర్వే జరిగిన గ్రామాలలో పాసుపుస్తకాలు పంపిణీ జరిగేలా ప్రణాళికను రూపొందించడం జరిగిందని, అందులో భాగంగానే నేడు ఈ గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా నల్లగుంట్ల గ్రామపంచాయతీలోని రీ సర్వే జరిగిన జి మోరాయి పల్లె రెవెన్యూ గ్రామంలో 87 మంది లబ్ధిదారులకు, ఈ కార్యక్రమంలో భాగంగా అందరూ పట్టాదారు హక్కుదారులతో ఈ కేవైసీ చేపించి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి సిద్దయ్య, సిబ్బంది రంగా, వీఆర్వోలు, స్థానిక ప్రజాప్రతినిధులు, భూ హక్కుదారులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల్లో ఎంవిఐ మాధవరావు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల పోలీస్ స్టేషన్ నందు 37వ జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలు 30 రోజులపాటు జనవరి1 నుండి 31వరకు నిర్వహించడం జరుగుతుందని మార్కాపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు తెలిపారు. రోడ్డు భద్రత సాంకేతిక పరివర్తన నినాదంతో మంగళవారం మార్కాపురం జిల్లా బేస్తవారిపేట పోలీస్ స్టేషన్లో మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. మార్కాపురం జిల్లా రవాణా శాఖ అధికారి కుమారి చందన ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్లు,లారీ డ్రైవర్లు, లారీ ఓనర్స్‌కి ప్రమాదాలు వాటి నివారణ, రహదారిపై మన బాధ్యత గురించి లారీ డ్రైవర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్‌కి ప్రమాదాలకు మృతి కారణం రోడ్డుపై నిర్లక్ష్యంగా నడపడం వల్లనే ప్రమాదాలకు ముఖ్య కారణమని, ఓవర్ స్పీడు , డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం మత్తు పదార్థాలు సేవించకుండా, డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా సీట్లు ధరించాలని, మోటర్ సైకిల్ హెల్మెట్ ధరించాలని,ప్రతి డ్రైవర్ రోడ్డు మీద వెహికిల్స్ నడిపేటప్పుడు మన కుటుంబాన్ని గుర్తు చేసుకోవాలన్నారు.అలా కాపాడిన వారిని గుడ్ సమ్ రిటన్( రక్షకుడు) అంటారు.రోడ్డు ప్రమాదం గాయపడిన వారికి కోల్డ్ నెంబర్లు హాస్పిటల్ నందు చేర్చిన గుడ్ సమారిటన్ ప్రోత్సాహంక నగదు బహుమతి రూ.5వేలు అందించడం జరుగుతుంది.ప్రతి వాహనానికి తప్పనిసరిగా ఆర్‌సి, ఇన్సూరెన్స్,పొల్యూషన్, ప్రతి డ్రైవర్‌కు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎ మాధవరావు తెలియజేశారు.

## ఎస్టీ రైతులకు పురుగుమందుల పంపిణీ



ఎర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పప్పుదినుసుల ఉత్పత్తిని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం చేపట్టిన జాతీయ ఆహార భద్రత, పోషణ మిషన్ కార్యక్రమం కింద మంగళవారం పురుగుమందుల పంపిణీ జరిగింది. మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఖరీఫ్ సీజన్‌లో కంది పంట సాగు చేసిన 25 మంది ఎస్టీ రైతులకు మొత్తం 20 హెక్టార్ల మేరకు 50 శాతం రాయితీపై పురుగుమందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే. నీరజ, గ్రామ వ్యవసాయ సహాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.



## ఉన్నత పాఠశాలకు హ్యాండ్ బాల్స్ బహూకరణ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారుల కొరకు అర్ధవీడు మండలం మొహిద్దీన్ పురం గ్రామానికి చెందిన కందుల విష్ణువర్ధన్ రెడ్డి రూ.5వేలు విలువైన హ్యాండ్ బాల్స్ బహుకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కావూరి జనార్ధన్ మంగళవారం తెలిపారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓగుబోయిన శ్రీనివాసులు ఓల్డ్ స్టూడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి తన గురువు పనిచేసే పాఠశాల క్రీడాకారులను ప్రోత్సహిస్తూ హ్యాండ్ బాల్స్‌ను బహుకరించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ రాయి వెంకట సుధాకర్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

టంగుటూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు బృందం టంగుటూరు టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా చిలకలూరిపేట నుండి నెల్లూరు వైపు అక్రమంగా తరలిస్తున్న 450 రేషన్ బియ్యం బ్యాగులను పట్టుకున్నారు. ఒక్కొక్క బ్యాగు 50 కేజీలు ఉన్నట్లు ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని అన్నల దాసు పవన్ రాజు, కిషోర్, శ్రీనివాసులుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపారు.



## గ్రామీణ బ్యాంకు సేవలతో అభివృద్ధి చెందండి

కొమరోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సేవలను పొందండి, అభివృద్ధి చెందండి అని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మార్కాపురం రీజినల్ మేనేజర్ ఈ వెంకటేశ్వర్లు మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి పంచాయతీ పాములూరు పల్లి గ్రామంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ కొమరోలు శాఖ ఆధ్వర్యంలో కళాజాత కళాకారులు బ్యాంకు డిపాజిట్ పథకాలు, రుణ సదుపాయాలు, బీమా పథకాలు, సైబర్ నేరాలు ప్రజలకు అర్థమయ్యే రీతిలో నాటక ప్రదర్శన ద్వారా వివరించడం జరిగింది. అనంతరం మార్కాపురం రీజినల్ మేనేజర్ ఇ.వెంకటేశ్వర్లు గ్రామ ప్రజలను ఉద్దేశించి కొమరోల్లోని గ్రామీణ బ్యాంకు సేవలను పొందాలని, ప్రతి ఒక్కరూ తమ బ్యాంకు ద్వారా లబ్ధి పొందాలని, లబ్ధిదారులు అభివృద్ధి చెందుతూ, బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడాలని కోరడం జరిగింది. అలాగే ఇటీవల కాలంలో తమ ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ద్వారా పంపిణీ చేసిన క్రాప్ కటింగ్ మిషన్లు, ఫోర్ వీలర్ లు, ఎలక్ట్రికల్ ఆటోలు పొందిన లబ్ధిదారులు, వాటి ద్వారా లబ్ధిదారులు పొందుతున్న ఆదాయాన్ని, బ్యాంకు అందిస్తున్న సేవలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజన్ ఆఫీస్ సీనియర్ మేనేజర్ వెంకట్ సాయి, బ్యాంక్ మేనేజర్ అన్వేష్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రసన్న, క్యాషియర్ గాయత్రి, బ్యాంకు సిబ్బంది కిరణ్, బాషా, గ్రామ రైతులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ఒంగోలుకు భరోసా.. పోలీసింగ్‌కు కొత్తబాట

## కఠిన నిర్ణయాలతో నేరస్తులకు చట్ట బలం

## మానవీయ దృష్టితో ప్రజల విశ్వాసం గెలుచుకుకున్న డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు

**పోలీసు అనే మాట వినగానే ఒకప్పుడు ప్రజల్లో భయం, సందేహం ఉండేది. కానీ ఒంగోలు పట్టణంలో ఆ భావన క్రమంగా మారుతోంది. పోలీసు అంటే కేవలం కఠినత్వం కాదు, అవసరంలో అండగా నిలిచే వ్యవస్థ అనే నమ్మకాన్ని ప్రజల్లో బలపరుస్తున్నారు ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు. చట్టం అమలులో ఎక్కడా రాజీపడని ఆయన, అదే సమయంలో ప్రజల సమస్యలను సానుభూతితో వింటూ పరిష్కార మార్గాలు చూపుతున్నారు. నేర నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూనే, సామాన్యుల జీవితాల్లో భరోసా కలిగించే పోలీసింగ్ మోడల్‌ను ఒంగోలులో అమలు చేస్తున్నారు.**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఒంగోలు పట్టణంలో శాంతిభద్రతలు సజావుగా కొనసాగడంలో డీఎస్పీ రాయపాటి శ్రీనివాస రావు కీలక పాత్ర పోషిస్తున్నారు. క్రమశిక్షణ, కట్టుదిట్టమైన అమలు, అదే సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండే అధికారిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. నేర నియంత్రణలో ముందడుగు వేస్తూనే, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం ఆయన పని తీరుకు ప్రధాన లక్షణం. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా ఒంగోలులో పోలీసింగ్‌కు కొత్త దిశ చూపిస్తున్నారు. సున్నితమైన కేసులను కూడా శాంతి యుతంగా పరిష్కరించే నైపుణ్యం ఆయనలో కనిపిస్తుంది. యువతను తప్పుదారి పట్టకుండా కౌన్సెలింగ్ చేయడం, కాలేజీలు,పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా సమాజంలో మార్పు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ప్రత్యేకంగా పండుగలు, రాజకీయ సభలు, భారీ కార్యక్రమాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంలో ఆయన ప్రణాళికాబద్ధత స్పష్టంగా కనిపిస్తుంది. ఇదే కారణంగా పోలీస్ శాఖలోనే కాకుండా, ప్రజల్లోనూ ఆయనపై నమ్మకం పెరుగుతోంది.

### నేరాలపై ఉక్కుపాదం

ఒంగోలు పరిధిలో చోరీలు, అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా కేసులపై డీఎస్పీ రాయపాటి శ్రీనివాస రావు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. నేరస్తులకు చట్టం ఎంత గట్టిదో స్పష్టంగా చూపించడంలో ఎక్కడా రాజీ పడడం లేదు. ప్రత్యేక బృందాల ఏర్పాటు, రాత్రి పహారా బలోపేతం, అనుమానితులపై నిఘా పెంచడం వంటి చర్యలతో నేరాల శాతం గణనీయంగా తగ్గినట్లు పోలీస్ వర్గాలు చెబుతున్నాయి.



### ప్రజలతో పోలీస్.. పోలీస్‌తో ప్రజలు

కేవలం కార్యాలయనికే పరిమితం కాకుండా, నేరుగా ప్రజల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకునే విధానాన్ని డీఎస్పీ అమలు చేస్తున్నారు. కాలనీలు, వ్యాపార ప్రాంతాలు, బస్టాండ్, రైల్వే స్టేషన్ వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రత్యక్షంగా పర్యటిస్తూ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. దీనివల్ల చిన్న సమస్యలు పెద్ద సమస్యలుగా మారకుండా ముందే పరిష్కారం అవుతున్నాయి.

### మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి

మహిళలపై నేరాల నివారణకు ఆయన ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. టీమ్‌ల పర్యవేక్షణ, విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేసేలా పోలీస్ స్టేషన్లలో సానుకూల వాతా వర ణం కల్పించడం వంటి చర్యలు ప్రశం సలు పొందుతున్నాయి. "చట్టం మహి ళల పక్షాన నిలుస్తుంది" అన్న నమ్మ కాన్ని ఆయన చర్యలు బలపరుస్తున్నాయి.

### రోడ్డు భద్రతే లక్ష్యం

ఒంగోలు పట్టణంలో రోడ్డు ప్రమాదాల తగ్గింపే లక్ష్యంగా డీఎస్పీ ప్రత్యేక చర్యలు చేపట్టారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తనిఖీలు మాత్రమే కాకుండా, అవగాహన కల్పించడానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. యువతతో నేరుగా మాట్లాడి, ప్రమాదాల వల్ల కుటుంబాలకు కలిగే నష్టాన్ని వివరించడం ద్వారా బాధ్యతాయుత డ్రైవింగ్‌పై దృష్టి సారిస్తున్నారు.

### యువతను దారిలో నడిపించే ప్రయత్నం

తప్పుదారి పడుతున్న యువతను శిక్షించడం కంటే మార్గనిర్దేశం చేయాలనే ఆలోచనతో కౌన్సెలింగ్ విధానాన్ని అమలు చేస్తున్నారు. చిన్న నేరాల్లో చిక్కుకున్న యువకులను వారి తల్లిదండ్రుల సమక్షంలో హెచ్చరించి, భవిష్యత్తుపై దృష్టి పెట్టేలా చేయడం ద్వారా అనేక కుటుంబాల్లో ఆనందం నింపుతున్నారు.

### పండుగలు, రాజకీయ కార్యక్రమాల్లో పటిష్ట భద్రత

పండుగలు, రాజకీయ సభలు, భారీ జనసమూహం చేరే కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిర్వహణ చేయడంలో ఆయన అనుభవం స్పష్టంగా కనిపిస్తుంది.

### పోలీస్ శాఖలోనూ ఆదర్శం

తన కింద పనిచేసే సిబ్బందితో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూనే, క్రమశిక్షణలో ఎక్కడా రాజీ పడని అధికారిగా రాయపాటి శ్రీనివాస రావు గుర్తింపు పొందారు. సిబ్బందిలో ఆత్మవిశ్వాసం పెంచుతూ, బాధ్యతాయుతంగా పనిచేయించే నాయకత్వం ఆయన బలంగా మారింది.

### ప్రజల నమ్మకమే తన బలం

"పోలీసు ప్రజలకు సేవ చేయడానికి ఉన్న వ్యవస్థ" అన్న నమ్మకంతో పనిచేస్తున్న డీఎస్పీ రాయపాటి శ్రీనివాస రావు, ఒంగోలు పోలీసింగ్‌కు విశ్వసనీయత తీసుకొచ్చారు. కఠినత్వం, మానవీయత రెండింటినీ సమతుల్యం చేస్తూ ముందుకు సాగుతున్న ఆయన సేవలు ఒంగోలు ప్రజలకు భరోసాగా నిలుస్తున్నాయి.





ఒంగోలు నగరంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, కమిషనర్ వెంకటేశ్వర్లు మంగళవారం రాత్రి పరిశీలించారు.

# పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలి

## అధికారులకు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశం



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని అధికారులను స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశించారు. ఒంగోలు నగరపాలకసంస్థ, ఒంగోలు, కొత్తపట్నం మండలాల అధికారులతో మంగళవారం ఆయన తన నివాసంలో సమావేశం నిర్వహించారు. నగరంలో చేపట్టిన రోడ్ల విస్తరణ, డ్రెయినేజీల నిర్మాణాలు, సర్కిల్స్ డవలప్ మెంట్, గ్రీనరీ ఏర్పాటు, డివైడర్ల అభివృద్ధి పనులకు సంబంధించి పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల చేపట్టిన అన్నీ పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, డ్రెయినేజీల శుభ్రతపై దృష్టి పెట్టి పని చేయాలని ఆదేశించారు. ప్రతి చోట బ్లీచింగ్, సున్నం చల్లాలని, ప్రతి డివిజన్‌లో ఫాగింగ్ పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలని చెప్పారు. తాగునీటి సరఫరాలో సమయపాలన పాటించాలన్నారు. ఒంగోలు, కొత్తపట్నం మండలాలలోని వివిధ గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు, పారిశుధ్యం నిర్వహణ గురించి మండల పరిషత్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె.వెంకటేశ్వర రావు, జిల్లా అభివృద్ధి అధికారి ఎం.వెంకటేశ్వర రావు, ఒంగోలు కార్పొరేషన్ ఇంజినీర్ ఏసయ్య, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, శానిటరి సూపర్ వైజర్ ఎన్.పిచ్చయ్య, ఒంగోలు, కొత్త పట్నం మండలాల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.



# చిన్నగంజాం చిత్రకారుడు శ్రీనివాసరెడ్డికి గోల్డ్‌మెడల్



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: శ్రీ సత్యసాయి స్పిరిచ్యువల్ సిటీ అమరావతిలో నిర్వహిస్తున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభలో, చిత్రకళ విభాగంలో బాపట్ల జిల్లా చిన్నగంజాం గ్రామానికి చెందిన చిత్రకారుడు సూరిబోయిన శ్రీనివాసరెడ్డికి గోల్డ్‌మెడల్ లభించింది. రామోజీరావు హస్తకళల ప్రాంగణంలో గోల్డ్‌మెడల్‌ను అందజేయడంపై పలువురు అభినందించారు.

# రహదారి భద్రతా నియమాలను పాటించాలి

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ర్యాలీలో ఎమ్మెల్యే దామచర్ల, జేసి గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశాన్ని రహదారి ప్రమాద రహిత జిల్లాగా చేయటం కోసం అందరూ కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఒంగోలులో ప్రకాశం భవనం నుంచి మినీ స్టేడియం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, నగర మేయర్ గంగాడ సుజాతలతో కలిసి ఆయన జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణతో భద్రత సాంకేతికతతో పరివర్తన అనే ఇతివృత్తంతో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేలా నెల రోజులపాటు విస్తృత స్థాయిలో ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలు పాటించడం మన అందరి బాధ్యత అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటోందని, దీని వల్ల కూడా ప్రమాదాలు తగ్గుతాయన్నారు. మేయర్ మాట్లాడుతూ ప్రజల భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రయాణ సమయంలో అందరూ బాధ్యతగా ఉంటే ప్రమాదాలను నియంత్రించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డిటిసి ఆర్.సుశీల, రహదారులు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపీ నాయక్, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



# పురపాలక సంఘ పరిధిలోని బిపిఎస్ ప్లాన్‌పై సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: పురపాలక సంఘ కమీషనర్ ఛాంబర్ రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రాంతీయ ఉప సంచాలకులు, పట్టణ, గ్రామ ప్రణాళిక శాఖ, గుంటూరు బిల్డింగ్ పెనలైజేషన్ స్కీమ్ బిఆర్ఎస్ లేఅవుట్ రెగ్యులరైజేషన్ ఎల్ఆర్ఎస్ స్కీమ్ అమలుపై విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పురపాలక సంఘ పరిధిలో బిఆర్ఎస్, ఎల్ఆర్ఎస్ పథకాల క్రింద ఇప్పటి వరకు అందిన దరఖాస్తులు, పరిశీలన పూర్తైన దరఖాస్తులు, మంజూరైనవి, ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను సమగ్రంగా సమీక్షించారు. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.వార్డు ప్లానింగ్, రెగ్యులరైజేషన్ సెక్రటరీలు ఎల్ఆర్ఎస్ ప్రతి దరఖాస్తును ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, పట్టణ ప్రణాళిక నిబంధనలకు అనుగుణంగా క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అవసరమైన పత్రాలు, సైట్ ఇన్స్పెక్షన్ నివేదికలు, మ్యాపులు, ఫీజుల చెల్లింపు వివరాలు సరిగా ఉన్నాయా లేదా అన్నదాన్ని నిర్ధారించి మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లోపాలు ఉన్న దరఖాస్తుల విషయంలో సంబంధిత దరఖాస్తుదారులకు తక్షణమే సమాచారం అందించి, సవరణలు చేయించుకునేలా మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. అలాగే, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా ఈ పథకాలను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.అనధికార భవనాలు, లేఅవుట్లను నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్ చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో చట్టపరమైన సమస్యలు నివారించవచ్చని, అలాగే పట్టణ అభివృద్ధి క్రమబద్ధంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయమై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వార్డు స్థాయిలో ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పట్టణ ప్రణాళిక అధికారి సర్వేపల్లి మల్లికార్జున రావు ,వార్డు ప్లానింగ్ మరియు రెగ్యులరైజేషన్ సెక్రటరీలు, లైసెన్సుడ్ సర్వేయర్ లు ,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలి

పర్చూరు, మేజర్‌న్యూస్: గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు కొల్లా రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బొమ్మల సెంటర్లో ధర్నా నిర్వహించి. తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించి అనంతరం రామ్మోహన్ రావు మాట్లాడుతూ. ప్రభుత్వాలు మారుతున్న రైతులు కష్టాలు తీరడం లేదని కృష్ణానది తీర ప్రాంతానికి త్రాగు సాగునీటి కోసం . ప్రభుత్వం ఇప్పటికే 109 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిందని వీటిలో 75. కోట్ల రూపాయలు పెదనందిపాడు ప్రాంతానికి మంజూరు చేసిందని ప్రభుత్వం అదనంగా ఏడు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లయితే గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించవచ్చని తక్షణమే భూసేకరణకు నిధులు మంజూరు చేసి గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించి త్రాగు సాగు నీరు ఇచ్చేవరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో తోకల కృష్ణ మోహన్ కోట శ్రీనివాసరావు, ఒగ్గిశెట్టి నరసింహారావు. కటారి సురేంద్ర. యద్దనపూడి హరి రైతులు పాల్గొన్నారు.




## రైతు పంట నమోదు చేయించుకోవాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి రైతు రబీ 2025-26 సంవత్సరానికి గాను పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అవ్వారు మహేష్ బాబు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని అరవపల్లి నల్లూరు గ్రామాలలో రైతులతో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులందరూ కూడా ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ను ఇన్స్టాల్ చేసుకోవడం ద్వారా రైతు యొక్క సమగ్రమైన సమాచారం తన ఫోన్లో చూసుకోవచ్చని పంట నమోదైన వివరాలుతోపాటు వ్యవసాయ సంబంధమైన వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు అలాగే రైతులకు బాగా ఉపయోగపడే పాడిపంటలు మ్యాగజైన్స్ కి సంబంధించి సబ్స్క్రిప్షన్ కూడా తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు సాయి సుధీర్ రైతులు పాల్గొన్నారు.

# చేతులు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం



కొల్లూరు మేజర్‌న్యూస్: పరిసరాలతో పాటు చేతులు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యం బాగుంటుందని ఏఎన్ఎం కృష్ణప్రియ అన్నారు.కొల్లూరు గౌడ్ పాలెం అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు హ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎన్ఎం కృష్ణప్రియ మాట్లాడుతూ వ్యాధులు ముఖ్యంగా బ్యాక్టీరియా వైరస్ ప్రోటోజ వంటి సూక్ష్మ జీవుల వల్ల వ్యాపిస్తాయని ఇవి ఒకరి నుంచి మరొకరికి సంక్రమించకుండా ఉండాలి అంటే హ్యాండ్ వాష్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. చేతులు శుభ్రం పరుచుకుంటే మనమందరం ఆరోగ్యంగా ఉంటామన్నారు. అంగన్వాడి కార్యకర్త ఆదిలక్ష్మి మాట్లాడుతూ చేతులు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల నివారణపై ప్రజల్లో అవగాహన కలిగించడం కోసమే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మన చుట్టూ ఉండే పరిసరాలతో పాటు చేతులను కూడా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆహారం తీసుకునేటప్పుడు చేతులను, వాడే వస్తువులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా త్రాగునీరు తీసుకునేటప్పుడు శ్రద్ధ వహించి పరిశుభ్రమైన త్రాగునీటిని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్తలు భాగ్యలక్ష్మి, నాగలక్ష్మి ,సుబ్బమ్మ ,తల్లులు పాల్గొన్నారు.



## పురపాలక సంఘ పరిధిలో పందులు తిరిగితే చర్యలు

రేపల్లె, మేజర్‌న్యూస్: పురపాలక సంఘ పరిధిలో రహదారులపై ప్రభుత్వ కార్యాలయాలు గృహాలు సముదాయాలలో పందులు తిరిగితే వాటిని పట్టుకుని అడవులలో వదులుతామని మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు పందుల పెంపకం దారులను హెచ్చరించారు మంగళవారం పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పందుల పెంపకం దారులకు ప్రత్యేక సమావేశం నిర్వహించి వాటిని ఊరుకు దూరంగా ఉంచుకోవాలని ప్రధాన రహదారుల పైకి రావడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతూ వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నారని వీటిని దృష్టిలో ఉంచుకొని ఊరికి చివర పందులను పెంచుకోవాలని సూచించారు.



## నాగండ్ల, సూదివారిపాలెంలో పొలం పిలుస్తోంది

నాగండ్ల, సూదివారిపాలెంలో పొలం పిలుస్తోంది

ఇంకొల్లు, మేజర్‌న్యూస్:ఇంకొల్లు మండలంలోని నాగండ్ల మరియు సుదివారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయ అధికారిణి ఎస్.మేరమ్మ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వరిలో వచ్చు జింక్ లోపం నివారణ గురించి రైతులకు వివరించారు. ఈ ఈలోపం నివారణకు జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటిలో కలుపుకొని ఒక ఎకరానికి 200 లీటర్లలో 400 గ్రాముల జింక్ సల్ఫేట్ కలుపుకొని మూడు రోజుల వ్యవధితో మూడుసార్లు పిచికారి చేయాలని సూచించారు. పొటాష్ ఎరువుయొక్క ప్రాముఖ్యతను గురించి రైతులకు వివరించారు. పొటాష్ ఎరువును ఆఖరి దుక్కిలో ఒకసారి మరియు ఆఖరి దఫా ఎరువులో ఒకసారి రెండుసార్లు వేసినట్లయితే పైరు ఆరోగ్యంగా పెరుగుతుందన్నారు. రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలని తాము పండించిన పంట మార్కెట్ ద్వారా కొనుగోలు చేయుటకు పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు గోపాలకృష్ణ, నాగండ్ల, సుదివారిపాలెం రైతులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక, సాహిత్య పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



బాపట్ల, మేజర్ న్యూస్: వి .వి .ఐ .టి, ఆర్.వి. ఆర్. జె. సి ఇంజనీరింగ్ కళాశాల నిర్వహించిన జాతీయ స్థాయి సాంకేతిక సాంస్కృతిక మరియు క్రీడా ఉత్సవం లో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి వివిధ పోటీలలో గెలుపొంది బహుమతులు సాధించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను కళాశాల సిబ్బంది, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ కార్యవర్గ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు .ఈ సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యతోపాటు సృజనాత్మకతను పెంపొందించే ఇటువంటి పోటీలలో విద్యార్థులు రాణించడం సంతోషకరంగా ఉందని అన్నారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ మానం నాగేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలో శిక్షణ పొంది , వివిధ పోటీలలో పాల్గొనుటకు కళాశాల అన్ని వసతులను కల్పించుచున్నదని తద్వారా విద్యార్థికి ఆత్మవిశ్వాస వృద్ధి మరియు సమిష్టి భావన పెరుగుతాయని తెలిపారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ రమా దేవి మాట్లాడుతూ సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల మానసిక ఎదుగుదల లకు ఎంతో ఉపయోగపడతాయని తద్వారా ఆలోచన సామర్థ్యం పెంపొంది అనుకున్న విజయమును సాధించగలరని తెలిపారు . ఈ కార్యక్రమమునకు కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఆచార్య డి. నిరంజన్ బాబు , ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ పి. నాగ మల్లేశ్వరరావు , స్టాఫ్ కోఆర్డినేటర్స్ డాక్టర్ కే రాజేంద్ర డాక్టర్ వీరయ్య , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు .



## అగ్ని ప్రమాద బాధితులకు బిజెపి చేయూత

రేపల్లె, మేజర్‌న్యూస్: అగ్ని ప్రమాద బాధితులకు అందరూ అండగా ఉండి చేయూతను అందించాలని బిజెపి సీనియర్ నాయకులు పిన్ని సాంబశివరావు కోరారు మంగళవారం మండల పరిధిలోని మోర్తోట పంచాయతీ జంగాలపాలెం గ్రామంలో ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలి దగ్ధమైన గృహములను సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించి నిత్యావసర సరుకులు బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమం రూరల్ కన్వీనర్, యేమినేని డేనియల్ బాబు, అన్నం సాయి, రాజు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# కిల్కారి సేవలపై అవగాహన కార్యక్రమం

వేటపాలెం, మేజర్‌న్యూస్ : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆశా దే కార్యక్రమంలో కిల్కారి ఉ తల్లి బిడ్డల సంరక్షణ సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కిల్కారి రీజినల్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజు పాల్గొని, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, పీహెచ్‌సీ సిబ్బందికి కిల్కారి సేవల ప్రాముఖ్యతను వివరించారు.గర్భిణీలు, బాలింతలు కిల్కారి వాయిస్ కాల్స్ పొందాలంటే ఆర్‌సీహెచ్ పోర్టల్‌లో సరైన సమయంలో ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం మాతాశిశు మరణాలను తగ్గించేందుకు ఈ సేవలను ప్రవేశపెట్టిందని తెలిపారు. గర్భిణీ నాలుగు నెలల నుంచి పుట్టిన బిడ్డకు ఒక సంవత్సరం వయస్సు వచ్చే వరకు నెలకు ఒకసారి వాయిస్ కాల్స్ ద్వారా ఆరోగ్య సమాచారం అందుతుందని వివరించారు. కిల్కారి కాల్ వచ్చే నంబర్ 91160040 3660ను గర్భిణీలు, బాలింతలు తమ మొబైల్‌లో సేవ్ చేసుకోవాలని, అవసరమైతే మళ్లీ వినేందుకు 14423 లేదా 18005321255 టోల్‌ఫ్రీ నంబర్లకు కాల్ చేయవచ్చని తెలిపారు. ఈ కాల్స్ ద్వారా గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హైరిస్క్ గర్భ ధారణ, టీకాలు, కుటుంబ నియంత్రణ పద్ధతులపై ముఖ్యమైన ఆరోగ్య సూచనలు అందుతాయని చెప్పారు. ఆశా కార్యకర్తలు తమ



పరిధిలోని ప్రతి గర్భిణీ, బాలింతకు కిల్కారి కాల్స్‌పై అవగాహన కల్పించి, నంబర్లను వారి మొబైల్‌లో సేవ్ చేయించి, నెలకు ఒకసారి వచ్చే కాల్‌ను పూర్తిగా వినేలా చూడాలన్నారు.డీపీఎచ్ఎన్ఓ సుగుణ, డీపీఓ పావని, డా. వై. స్వాతి కిరణ్, సిహెచ్ఓ దయమని, హెచ్‌వీలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల

# కేసుల ఛేదనలో స్మార్ట్ పోలీసింగ్‌ను వేగవంతం చేయాలి: ఎస్పీ

సూర్యప్రతినిధి, బాపట్ల



కేసుల దర్యాప్తులో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి మరియు వేగవంతమైన సేవలను ప్రజలకు అందించడంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఐటీ కోర్ అధికారులు మరియు సిబ్బందితో ఎస్పీ ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో స్మార్ట్ పోలీసింగ్ అప్లికేషన్ల వినియోగం, కేసుల దర్యాప్తులో పురోగతి మరియు వాటిని ఆన్‌లైన్ పోర్టల్స్‌లో అప్‌లోడ్ చేస్తున్న విధానాన్ని ఆయన స్వయంగా పరిశీలించి, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యమైన సాంకేతిక అప్లికేషన్ల వినియోగంపై ఎస్పీ మార్గదర్శకాలు: కేసులను అత్యంత వేగంగా ఛేదించేందుకు నాట్ గ్రిడ్ సాంకేతికత ఎంతో కీలకం. డేటా విశ్లేషణ ద్వారా నేరగాళ్ల ఆచూకీని త్వరగా గుర్తించేందుకు ప్రతి ఒక్కరూ ఈ అప్లికేషన్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎఫ్.ఐ.ఆర్ నమోదు మొదలుకొని, నిందితుల అరెస్టు, ఛార్జ్ షీట్ దాఖలు, న్యాయస్థానాలలో సదరు కేసుల పై జరిగే విచారణ వరకు ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు సిసిటిఎన్ఎస్ లో నమోదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలోని సెవెన్ ఇంటిగ్రేటెడ్ ఫామ్స్ సమాచారాన్ని ఎటువంటి జాప్యం లేకుండా నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. క్రైమ్ మాక్ ప్లాట్‌ఫారమ్ ద్వారా అంతర్ జిల్లా మరియు అంతరాష్ట్ర పోలీసులతో సమాచారాన్ని పంచుకో వచ్చు. దీనివల్ల మిస్సింగ్ కేసులు మరియు అంతరాష్ట్ర దొంగతనాల కేసులను వేగవంతంగా ఛేదించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ-సాక్ష్య అప్లికేషన్ ద్వారా నేర స్థలంలో వీడియోలు, ఫోటోలు మరియు సాక్షుల వాంగ్మూలాలను డిజిటల్ రూపంలో భద్రపరచడం ద్వారా కేసును బలోపేతం చేయవచ్చునన్నారు. డైల్ 112 అత్యవసర సమయాల్లో బాధితుల లొకేషన్‌ను జిపిఎస్ ద్వారా వేగంగా గుర్తించి, త్వరితగతిన ఆ ప్రదేశానికి చేరుకొని వారికి తక్షణ సహాయం అందించడానికి కొత్తగా అందించిన ట్యాబ్స్ ఎంతగానో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఈ సమావేశంలో సిసిఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, సోషల్ మీడియా సీఐ వి.సూర్యనారాయణ, డిసిఆర్బి సీఐ_.భుజంగరావు, ఇతర పోలీస్ అధికారులు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



## బహిరంగ ప్రదేశంలో మద్యం తాగే వారిపై కేసు నమోదు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : మందు బాబులు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన యెడల చర్యలు తప్పవని నిజాంపట్నం ఎస్ఐ కందుల తిరుపతిరావు అన్నారు.బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు మంగళవారం నిజాంపట్నం పరిసర ప్రాంతాల్లో ఎస్ఐ కందుల తిరుపతిరావు డ్రోన్_కెమెరాల సహాయంతో నిఘా చేపట్టి బహిరంగంగా మద్యపానం చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపై ఓపెన్ డ్రింకింగ్ కింద కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ కందుల తిరుపతిరావు మాట్లాడుతూ కోడిపందాలు, పేకాటలు, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా నిజాంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిరోజూ డ్రోన్_కెమెరాల నిఘాతో అన్ని ప్రాంతాలను పర్యవేక్షిస్తున్నామని ఎస్ఐ తెలిపారు.



## బీద మస్తాన్‌రావుకు టిడిపి నేతల శుభాకాంక్షలు

వేటపాలెం మేజర్‌న్యూస్: వేటపాలెం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొల్లప్రోలు కృష్ణ మంగళవారం నెల్లూరులోని రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు నివాసానికి మర్యాదపూర్వకంగా వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, జీడిపప్పు దండ వేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉమ్మడి శంకర్‌తో పాటు శ్రీరాములు, ఆర్కే యాదవ్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన, సాంకేతిక కళాశాల విద్యార్థుల అవగాహన సదస్సులు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన, సాంకేతిక కళాశాల, బాపట్ల విద్యార్థులు జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిర కార్యక్రమంలో భాగంగా మంగళవారం మూడవరోజు పండ్లు, కూరగాయల విలువ జోడింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ పండ్లు, కూరగాయలతో ఫ్రెంచ్ ఫ్రైస్, ఆరెంజ్ స్క్వాష్, ఆకు కూరలతో పౌడర్, బొప్పాయి జాం మొదలగు పదార్థాలు తయారు చేయడం వివరించి వాటిని ప్రదర్శించారు. మధ్యాహ్న కార్యక్రమంలో భాగంగా పిల్లలకు మహిళలకు ఆహార సమతుల్య పోషణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.చిన్నపిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు సమతుల్య పోషణ ఎంత ముఖ్యమైనదో తెలియజేశారు. బరువు, ఎత్తు, బాడీ మాస్ ఇండెక్స్( బిఎంఐ) ఉపయోగించి లెక్కించబడింది. వయసుకు తగినట్లు పోషకాహారం తింటే పౌష్టికత వస్తుందని తెలియజేశారు. ఏ ఆహారం ఏ సమయంలో ఎంత మోతాదులో తీసుకోవాలి అని, సరైన ఆహారం జీవులకు వైద్యం అని, అటువంటి ఆహారాన్ని వృధా చేయకుండా క్రమంగా స్వీకరించాలి అని విద్యార్థులకు,గ్రామస్తులకు తెలియజేశారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ గారి అధ్యక్షతతో, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎన్ వినోద (అసోసియేట్ ప్రొఫెసర్), డాక్టర్ ఇ. గౌతమి, కళాశాల అధ్యాపకులు వై. అరుణ కుమారి, సునీత, నాగలక్ష్మ గారి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామస్తులు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్ : ఉద్యోగులకు చెల్లించే గ్రాడ్యుటి సీలింగ్ 2 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారు గ్రాట్యూటీ చట్టాన్ని అమలుపరిచే చట్ట ప్రకారం చెల్లించాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సహకార బ్యాంకు వద్ద నిరసన దీక్షను చేపట్టారు ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ సహకార సంఘాలలో పనిచేసే ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఐదు లక్షల తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించి ఉద్యోగి సర్వీస్ లో మరణిస్తే ఆ కుటుంబం ఆధారం లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు. 2019 తర్వాత సహకార సంఘాలలో చేరిన ఉద్యోగుల వెంటనే రెగ్యులర్ చేయాలని వారికి కూడా జీవో నెంబర్ 36 అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వారి పాలెం కైతేపల్లి ఇసుకపల్లి మంత్రిపాలెం సహకార సంఘాల సీఈఓ లు బి కుమార్ రాజా బి సురేష్ బాబు పి నాగజ్యోతి స్టాఫ్ అసిస్టెంట్లు కే సుబ్రహ్మణ్యం ఏ వెంకటేశ్వరరావు శ్రీకాంత్ సిహెచ్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో డీఈఓ తనిఖీ

వేటపాలెం మేజర్‌న్యూస్ : బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి డి. శ్రీనివాసరావు వేటపాలెం మండలంలోని ఎంపీపీఎస్ నాయునిపల్లి ఈస్ట్ పాఠశాలను మంగళవారం సందర్శించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠ్యాంశాలపై విద్యార్థులు చూపుతున్న అవగాహన అభినందనీయమని పేర్కొన్నారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలోని భవిత సెంటర్‌ను సందర్శించి, అక్కడ ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన సూచనలు ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఐ. పురుషోత్తం, ఐఈ కోఆర్డినేటర్ జ్యోత్స్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభాదేవి తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం కరపత్రాల విడుదల



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండల పరిధిలో నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమానికి సంబంధించి హిందూ బంధువులను ఆహ్వానిస్తూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ హిందూ సమ్మేళనం బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా సమ్మేళన కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, హిందూ ధర్మం, సనాతన ధర్మ పరిరక్షణ లక్ష్యంగా ఈ హిందూ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ప్రత్యేకంగా యువత ముందుండి పాల్గొనేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సమ్మేళన ప్రధాన కార్యదర్శి కరణం మురళీకృష్ణ, సహాయ కార్యదర్శి విప్రవ నారాయణ, ఉప కోశాధికారి ముంగర వెంకటేశ్వరరావు, కార్యనిర్వాహక సభ్యులు కిరణ్ కుమార్, రామ్ నారాయణ, సీతారామమ్మ, శ్రీకాంత్, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి సిబ్బంది కృషి చేయాలి: కమిషనర్ శ్రీధర్

కనిగిరి, మేజర్‌న్యూస్: పురపాలకసంఘం పరిధిలో నెలకొన్న సమస్యలు ప్రజల నుండి తెలుసుకుని సత్వరమే పరిష్కరించాలని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. మంగళవారం పురపాలక సంఘ పరిధిలోని శివనగర్ కాలని, బి.సి కాలని తదితర ప్రాంతాల్లో మునిసిపల్ కమీషనర్ పి. శ్రీధర్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థల పనితీరును క్షత్రస్థాయిలో పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న కాలువలను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్యం మరియు నీటి సరఫరా సేవలు నిరంతరంగా, సమర్థవంతంగా కొనసాగాలని సంబంధిత మునిసిపల్, సచివాలయ సిబ్బందికి కమీషనర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు వ్యక్తం చేసిన సమస్యలను, తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశించారు. కమీషనర్ వెంట పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,అసిస్టెంట్ ఇంజనీర్ మాధవ, శానిటరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, మునిసిపల్, సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

## నాయీబ్రాహ్మణుల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో నాయి బ్రాహ్మణ కులస్తులు కులవృత్తి అయిన క్షవర వాయిద్య రంగాలు నాదస్వరం ఉన్నవారికి 50 సంవత్సరాలకు పెన్షన్లు అందించాలని గుంటూరు జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం కార్యదర్శి అద్దేపల్లి సాంబశివరావు కోరారు మంగళవారం పట్టణంలో నాయి బ్రాహ్మణ నూతన క్యాలెండర్ను ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు పనిచేసే ప్రదేశాలలో అనేక వివక్షతలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ క్షవర వృత్తి రంగంలో పెట్టుబడిదారులు పెరగడం వల్ల కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న నాయి బ్రాహ్మణులు ఆర్థికపరమైన ఇబ్బందులకు గురవుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ప్రభుత్వం ఆర్థికపరమైన సహకారం అందించాలని కిషోర్ కోరారు ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు కొల్లూరు అప్పారావు కొడాలి ఆనందరావు ఎస్ బాబు కే బాజీ సాంబశివరావు సాయి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి: కలెక్టర్



**సూర్యప్రతినిధి, బాపట్ల**

రిజిస్ట్రేషన్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. పిట్టలవానిపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని కలెక్టర్ తెలిపారు. ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలపై ఆరా తీశారు. మంగళవారం ఆ కార్యాలయంలో జరిగిన ఎనిమిది రిజిస్ట్రేషన్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఆన్ లైన్ లో సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించారు. స్లాట్ బుకింగ్, ఆధార్ అనుసంధానంతో డాక్యుమెంట్ల నిక్షిప్తం చేసే ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. భూమి మార్కెట్ ధర, ప్రభుత్వ విలువను తెలుసుకొనేందుకు నిజాంపట్నం మండలం నుంచి వచ్చిన శ్రీనివాసరావుతో కలెక్టర్ మాట్లాడారు. ఆమొదాలపల్లి గ్రామంలో భూమి మార్కెట్ విలువను తెలుసుకోవడానికి రూ.50లను చలానా కట్టినట్లు కలెక్టర్ కు సదరు వ్యక్తి వివరించారు. చలానా ఆధారంగా ఆన్ లైన్ నుంచి జారీ చేసిన ఆ భూమి మార్కెట్ ధర ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం పోర్టల్ ద్వారా జరిగే క్రయవిక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సదరు పట్టా భూముల డాక్యుమెంట్ల ధ్రువీకరణ ప్రక్రియ, అమ్మకందారులు, కొనుగోలు దారుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన, వారి వేలి ముద్రలు, ఐరిష్ నిక్షిప్తం చేసే విధానాలను ఆయన పరిశీలించారు. పిట్టలవానిపాలెం మండలంలో 1957 సంవత్సరంలో ఏర్పాటు చేసిన రిజిస్ట్రార్ కార్యాలయం దస్త్రాలను పరిశీలించారు. సబ్ రిజిస్ట్రార్ డిప్యూటేషన్ పై వెళ్లినప్పటికీ కార్యాలయం సీనియర్ సహాయకులు పఠాన్ హుస్సేన్ ఖాన్ చేస్తున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభతరంగా చేరాలని ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట పీవీపాలెం తహసీల్దార్ వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



## ఐదవ రోజుకు ధనుర్మాస జయంతి ఉత్సవాలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయి దత్తాత్రేయ స్వామి వారి ఆలయంలో ధనుర్మాస జయంతి ఉత్సవాలు మరియు 81 వ వార్షికోత్సవం మంగళవారం నాటికి ఐదవ రోజుకు చేరాయి.ఉదయం స్వామివారికి సుప్రభాతం నగర సంకీర్తన నిర్వహించారు. సాయినాధుని పాదుకులకు మారుతి స్వరూపుడు సాయినాధునకు నాగవల్లి దళములతో పూజలను మద్దుల శివరామ సుబ్రహ్మణ్యం.. లక్ష్మీప్రియ దంపతులు నిర్వహించారు. అనంతరం సాధనమండలి బ్రహ్మ విద్యాసం ఆధ్వర్యంలో నారాయణ ఉపనిషత్తు,అమృత బింధో పనిషత్తు,గీతా పారాయణ తత్వము సారాంశము నిర్వహించారు. అనంతరం మానేపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి భజన మండలి భట్టిప్రోలు వారిచే భజన సంకీర్తన నిర్వహించారు.ఈ కార్యక్రమాలను దేవాలయ అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు, మెంటా సాంబశివరావు, కూరాళ్ళ రవికుమార్,బుర్లే కిరణ్ కుమార్ తదితరులు పర్యవేక్షించారు.



## ఉప్పలపాడులో ఎల్ఇడి వీధిలైట్లు ఏర్పాటు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో పంచాయతీ సర్పంచ్ వై.ప్రవీణ్ కుమార్,పంచాయతీ టిడిపి అధ్యక్షుడు ఇసుకపల్లి తిరపతయ్య అధ్వర్యంలో ఎల్ఇడి వీధిలైట్లు మంగళవారం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా టిడిపి అధ్యక్షుడు తిరపతయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సహకారంతో పంచాయతీ ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పిస్తామని అదేవిధంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా రహదారుల శుభ్రత, తాగునీటి వసతులు ఇతర అవసరమైన వసతుల ఏర్పాటుకు కృషిచేస్తున్నట్లు అందులో భాగంగా గ్రామంలో ఎల్ఇడి లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, తిరపతయ్య, మౌలాలిరెడ్డి, రాజశేఖర్ గ్రామస్థులు ఉన్నారు.



## హెల్మెట్ పై అవగాహన సదస్సు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు భాగంగా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఎందుకు ధరించాలి అనే అంశంపై మంగళవారం బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పట్టణ సిఐ రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వల్ల మన ప్రాణానికి రక్షణ కవచంలా ఉంటుందన్నారు . మనకోసం మన కుటుంబ సభ్యులు ఎదురుచూస్తూ ఉంటారని హెల్మెట్ ధరించండి ప్రాణాన్ని రక్షించుకోండి అంటూ పోలీసులు యువకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పట్టణ సిఐ రాంబాబు వెహికల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ ట్రాఫిక్ పోలీసులు, మూర్తి, విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజుకు కోటి మహోత్సవాలు





భట్టిప్రోలు, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయతీ అద్దెపల్లి గ్రామంలో శ్రీరామ నామ క్షేత్రం లో 75వ శ్రీరామ నామ స్మరణ కోటి వజ్రోత్సవ మహోత్సవాలు మంగళవారం నాటికి మూడవ రోజుకు చేరాయి.ఉదయం గం 4 లకు శ్రీ వెంకటేశ్వర భజన భక్త సమాజం ఆర్గనైజర్ ఆత్మూరి మురళి సూర్యప్రకాశరావు (మురళి) ఆధ్వర్యంలో స్వామివారికి ప్రభాత సేవ నిర్వహించారు. గం 8.లకు శ్రీరామ యజ్ఞాన్ని జరిపారు. యజ్ఞంలో కొన్నిపాటి సత్యనారా యణ.. ఉమాదేవి,కొన్నిపాటి.. సత్యసాయి.. ఝాన్సీ వాణి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం తాతావారి పాలెం కు చెందిన వాకా గోవర్ధన ఆధ్వర్యంలో శ్రీరామ రామ సబ్బాక్షరి పటంతో నగరోత్సవం నిర్వహించారు.రాత్రి 10 గంటలకు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి ఆకు పూజను పసుపులేటి పిచ్చయ్య..లక్ష్మీ జయప్రద, గొట్టుముక్కల లోకనాథ్..దేవి శ్రీలక్ష్మి వేల్పూరి కిరణ్ కుమార్..లక్ష్మీ స్వరాజ్యం,పేర్లి వెంకట రంగారావు..వెంకట శ్రీదేవి దంపతులు పూజలో పాల్గొని 108 సార్లు హనుమాన్ చాలీసా పారా యణ చేశారు.ఈ కార్యక్రమాలను రామనామ క్షేత్రం అధ్యక్షులు కొన్నిపాటి భాస్కరరావు,కాగిత ఆంజనేయులు,వంగర చలమయ్య సిద్ధాంతి పర్యవేక్షించారు.

## ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తప్పవు : ఆర్డీఓ



చీరాల, మేజర్‌న్యూస్: అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేపడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ బాపట్ల వారి ఆదేశాల మేరకు చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాల్లో ఇసుక అక్రమ రవాణా నిరోధానికి రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్ అధికారులతో కలిసి ఆర్డీవో మంగళవారం చీరాల సంయుక్త సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రెవెన్యూ, మైనింగ్, పోలీసు, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ చినగంజాం నుంచి చీరాల వరకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు.అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలు పట్టుబడితే జి ఓ, ఎం ఎస్ నెం 100 ప్రకారం జరిమానాలు విధించనున్నట్లు తెలిపారు. డివిజనల్ స్థాయి బృందంగా ఆర్డీవో, ఎస్డీపీవో, డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీడీఓ) వ్యవహరిస్తారని తెలిపారు. మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపీడీఓ, ఎస్‌హెచ్ఓ, ఈఓపీఆర్డీ సభ్యులుగా ఉండగా, గ్రామ స్థాయిలో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, మహిళా పోలీసు, వీఆర్‌ఏలు కమిటీ సభ్యులుగా విధులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నిజాంపట్నం, మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని నిజాంపట్నం మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ కార్యవర్గ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కె. జ్యోతి, ఉపాధ్యక్షులుగా జి. సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా కె. జ్యోతి, సహాయ కార్యదర్శిగా ఎన్. వెంకటేశ్వర్రావు, ట్రెజరర్‌గా బి. వరప్రసాద్ ఎన్నికయ్యారు.



## పాపాయిపాలెం, పందిళ్లపలిపాలంలో పిలుస్తుంది

వేటపాలెం,మేజర్‌న్యూస్: వేటపాలెం మండలంలోని పాపాయిపాలెం, పందిళ్లపల్లి రైతు సేవ కేంద్రాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి ఎం. సరిత పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.రైతులందరూ తప్పనిసరిగా ఈ-క్రాప్ ద్వారా పంట నమోదు చేసుకోవాలని, అలాగే ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాల్సిందిగా సూచించారు. రైతు సేవ కేంద్రాల్లో యూరియా కొరత లేదని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మాచవరపు గోపికృష్ణ, మున్నంగి జస్వంత్ ఇత్రా, వ్యవసాయ సహాయకులు జ్యోతి, శ్రావ్య, సౌజన్య పాల్గొన్నారు. పలువురు రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## శక్తి యాప్, ఫోక్సో చట్టంపై అవగాహన

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో శక్తి టీం ఆధ్వర్యంలో మంగళవారం చీరాల పట్టణంలోని శ్రీ సాయి విద్యానికేతన్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళల భద్రతకు శక్తి యాప్ ప్రాముఖ్యత, చట్టం, సైబర్ నేరాల నివారణ, మత్తుపదార్థాల దుష్పరిణామాలపై విద్యార్థులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. టోల్‌ఫ్రీ నంబర్లు 1930, 1972, 100, 112, 181, 1091, 1098 వినియోగంపై వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లారీ ఢీ కొనడంతో వ్యక్తి మృతి



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: మండలంలోని రెడ్డిపాలెం వరలక్ష్మి హాస్పిటల్ వద్ద రాత్రి 8 గంటల సమయంలో నడుచు కుంటూ వెళ్తున్న శ్రీరామ్ నగర్ గ్రామానికి చెందిన పిట్టు శివారెడ్డి ు/శీ కోటిరెడ్డి,45 సంవత్సరములు అను అతనిని రేపల్లె నుండి బాపట్ల వైపు వెళ్తున్న లారీ గుద్దటం వలన అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించిన చందోలు ఎస్ఐ మల్లి వెంకట శివకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే కందుల




కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: రైతులకు మేలు చేసే ప్రభుత్వం మాది అని, రైతుల శ్రేయస్సుకు పాటుపదుతుందని వైసీపీ నాయకులు ప్రభుత్వం పై చేస్తున్న విమర్శలు మానుకోవాలని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఇరసలగుండం, నాగంపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన మీ భూమి మీ కోసం సభలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు ఓర్చలేక వైసిపి నాయకులు విమర్శలు చేస్తున్నార న్నారు. సిఎం చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మార్కాపురం జిల్లా చేసి నిరూపించారన్నారు.వైసిపి నాయకులు జిల్లా ఏర్పాటుపై హేళన చేయడం సరికాదన్నారు. ప్రజలకు చేరువుగా పాల అందించే కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. రిలయన్స్ కంపెనీ ద్వారా 3000మంది నిరుద్యోగులకు మండలంలో ఉపాధి లభిస్తుంది అన్నారు. ఇరుసల గుండం గ్రామానికి సాగర్ నీరు, ఎస్సీలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని మాజీ టిడిపి మండల కన్వీనర్ వరికూటి రామిరెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే కందుల సానుకూలంగా స్పందించారు. తాసిల్దార్ సురేష్ కు అనువైన భూములను గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఎఎంసి చైర్మన్ సయ్యద్ ఇమాంస,తాసిల్దార్ ఏ సురేష్,ఏవో ప్రకాష్ రావు, సర్పంచులు గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, పేరికె సుఖదేవ్, టిడిపి ప్రముఖ న్యాయవాది ఉడుములు లక్ష్మిరెడ్డి ,మాజీ టిడిపి కన్వీనర్ కనకం నరసింహారావు, వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కే నాసరయ్య, మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి, నాయకులు ముమ్మా కాటంరాజు, మండల టిడిపి ఉపాధ్యక్షులు కోనంకి సాల్మన్,డి బలరామిరెడ్డి, బి కృష్ణారెడ్డి, టిడిపి యువ నాయకులు సానికొమ్ము హర్షవర్ధన్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాసరావు, నాగంపల్లిలో జరిగిన సభలో చినారి కట్ల సింగిల్ విండో అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, మండల మాజీ కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం కొత్త పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పంపిణీ చేశారు.

## మంత్రి గొట్టిపాటికి ధన్యవాదాలు తెలిపిన హైస్కూలు సిబ్బంది

పంగులూరు, మేజర్‌న్యూస్: పంగులూరు ఉన్నత పాఠశాలో పలురకాల అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు, అధ్యాపకుల బృందం ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలోని స్థానిక పంగులూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన విద్యాశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మంగళవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు మాట్లా డుతూ 2025 సంవత్సరం సెప్టెంబర్ మూడవ తేదీన పంగులూరు ఉన్నత పాఠశాలలో మన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌చే సైకిల్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఆరోజున మంత్రి గొట్టిపాటి ఇచ్చిన హామీల మేరకు పంగులూరు ఉన్నత పాఠశాలలో భోజనశాల కొరకు మరియు అదనపు తరగతి గది కొరకు 50 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేస్తూ జిల్లా పరిషత్ సీపీలోకి ఉత్తర్వులు ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా పంగులూరు ఉన్నత పాఠశాలకు భోజనశాల మరియు అదనపు తరగతి గది మంజూరు చేయించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రుల కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు.

## ఐపిఎం ఉద్యోగుల సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఐపీఎం డిపార్ట్‌మెంట్ -2026 క్యాలెండర్‌ను మంగళవారం తాడేపల్లిలోని ఏపీ శాక్ కార్యాలయంలో ఐపిఎం డైరెక్టర్ నీలకంఠారెడ్డి ఆవిష్కరించారు. ఏపి ఐపియం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ నీలకంఠారెడ్డి ఐఏఎస్ వారు మాట్లాడుతూ ఐపిఎం ద్వారా ప్రజలకు ఎంతో మెరుగైన సేవలు అందించడానికి డిపార్ట్ మెంట్ కు పూర్వవైభవాన్ని తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని, అలాగే డిపార్ట్ మెంట్‌లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించడానికి ప్రాధాన్యతని స్తానని సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు, రాష్ట్ర కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, అసోసియేట్ ప్రెసిడెంట్ సప్పా శ్రీనివాస్, జయప్రకాష్, అఖిల్, శివకుమార్, భాస్కర్ రావు, అనిల్, ధనలక్ష్మ, వెంకట్రావు, రామకృష్ణ, సత్యనారాయణ, యోగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రైతుల భూహక్కులను మరింత భద్రపరిచే సమగ్రమైన ప్రణాళికలను ప్రభుత్వం రూపొందించడం జరిగిందని మండల తహసిల్దార్ పి.మురళి పేర్కొన్నారు. మండల పరిధిలోని మంగళవారం నంద నవనం, అక్కుచెరువుపాలెం గ్రామాలలో డీ సర్వే అనంతరం రాజముద్రతో ప్రచురితమైన నూతన పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ పంపిణీ కార్యక్రమం మండల తహసిల్దార్ పి.మురళి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు భూమి వివరాలు స్పష్టంగా తప్పులు లేకుండా భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉండే విధముగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు ప్రభుత్వం జనవరి రెండవ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఈ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్టు మరోసారి గుర్తు చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## నూతన పాసు పుస్తకాలతో భూ సమస్యలకు చెక్

### పాస్ పుస్తకాల పంపిణీలో తహసీల్దార్ బ్రహ్మయ్య

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాజముద్ర కలిగిన నూతన పాస్ బుక్కులతో భూ సంబంధిత సమస్యలకు చెక్ పడుతుందని చీమకుర్తి తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య పేర్కొన్నారు. మంగళవారం చీమకుర్తి మండలంలో రీ-సర్వే పూర్తి అయిన పిడతలపూడి, జి.ఎల్. పురం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి చీమకుర్తి మండల తహశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య చేతుల మీదగా ప్రభుత్వ రాజముద్రతో గల నూతన పట్టాదారు పాసుపుస్తకములను రైతులకు పంపిణి చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల తహసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య, గ్రామ రెవిన్యూ అధికారులు సుబ్బారావు, చంద్రశేఖర్, బాబురావు, పిడతలపూడి, జి.యల్ పురం గ్రామపార్టి నాయకులు, సచివాలయ సిబ్బంది స్థానిక గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పంట సాగు హక్కు పత్రాన్ని పొందాలి

మద్దిపాడు, మేజర్‌న్యూస్: కవులు రైతులందరూ పంట సాగు హక్కు పత్రాన్ని తప్పనిసరిగా పొందాలని మద్దిపాడు వ్యవసాయ అధికారి జి.స్వర్ణలత తెలిపారు. మద్దిపాడు మండలంలోని రాచవారిపాలెం గ్రామంనందు మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జి స్వర్ణలత మాట్లాడుతూ శనగ పంటను పరిశీలించి కొమ్మసాగుదలకు ఏసీపేట్ ంనానో యూరియా పిచికారి చేసుకోమని తెలిపారు.ప్రతి పంటను డిజిటల్ ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాల్సిందిగా తద్వారా ప్రభుతంద్వార అందే ప్రతి పథకం అనగా పంటకు మద్దతు ధర, పంటల భీమా, పంటనష్ట పరిహారం మొదలగునవి వర్తిస్తాయని చెప్పారు, కౌలు రైతులందరూ పంటసాగు హక్కు పత్రాన్ని పొందాలని తద్వారా వారు కూడా ఈ క్రాప్ చేయించుకోవచ్చు అని తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో రాచవరపాలెం గ్రామ సర్పంచ్ పురాలశెట్టి నాగమల్లేశ్వరి, గ్రామ రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## మార్పు బాలకృష్ణమ్మ 13వ వర్ధంతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఏపీటీఎఫ్ గిద్దలూరు కార్యాలయంలో మార్పు బాలకృష్ణమ్మకి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఎల్లా శ్రీనివాసులు జిల్లా గౌరవాధ్యక్షులు హుమాయూన్ కబీర్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.పాండురంగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్వి శేష్ కుమార్, జిల్లా అకాడమిక్ సభ్యులు డి.వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా కార్యదర్శి జి.పాండు, జిల్లా కౌన్సిలర్ ఎంవి రమేష్ పాల్గొన్నారు.

## 10న శనగ రైతుల జిల్లా సదస్సు




మద్దిపాడు, మేజర్‌న్యూస్: శనగ రైతుల జిల్లా సదస్సు ఈ నెల 10వ తేదీన విష్ణు ప్రియ కళ్యాణ మండపంలో జరుగుతుందని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షలు కావూరి వాసు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనగ రైతుల మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం 56 50 ఉంటే 5100 కు వ్యాపారులు విక్రయిస్తున్నారని తెలిపారు. తెల్ల శనగలు 5300 కు కొనుగోలు చేస్తున్నారు. సెనగ పంట ధరలు పడిపోవడానికి విదేశాల నుండి శనగలు దిగుమతి చేసుకోవడం వల్ల తీవ్ర ఇబ్బంది వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి హాజరవుతారని తెలిపారు. రైతు సోదరులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. రైతుసంఘం ప్రతినిధులు అందరూ హాజరుకావాలని కోరారు.

## రాష్ట్ర ఉన్నతాధికారులను కలిసిన బిళ్లా చెన్నయ్య



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉన్నతాధికారులను మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఫైనాన్స్ సెక్రటరీ ఓడరేవు వినయ్ చంద్‌ని, గుంటూరు మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాస్‌ని, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఐజీ త్రివిక్రమ్ వర్మలను వారి కార్యాలయాల్లో కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు. బిళ్లా చెన్నయ్య వెంట వారి మేనల్లుడు డాక్టర్ మేడికొండ అంబేద్కర్, తదితరులు ఉన్నారు.



# గుంటూరు ఛానల్ పొడిగింపు భూసేకరణ సర్వే వేగవంతం

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయనున్న గుంటూరు ఛానల్ పొడిగింపు పనులు ఊపందుకున్నాయి. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగింపుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియలో భాగంగా మంగళవారం అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశాల మేరకు రెవెన్యూ, వ్యవసాయ శాఖలు, భూ సర్వే విభాగానికి చెందిన బృందాలు సంయుక్తంగా సర్వే నిర్వహించాయి. ఛానల్ పొడిగింపునకు పర్చూరు నియోజకవర్గ పరిధిలో సుమారు 51 ఎకరాల భూసేకరణ అవసరం ఉండటంతో, భూముల గుర్తింపు, కొలతలు, యాజమాన్య వివరాల నమోదు ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు అమలుతో పర్చూరు ప్రాంతానికి సాగునీటి లభ్యత గణనీయంగా పెరిగి వ్యవసాయాభివృద్ధికి బలమవుతుందని అధికారులు తెలిపారు. భూసేకరణ సర్వే పూర్తయిన అనంతరం గుంటూరు



ఛానల్ పొడిగింపు పనులు వేగంగా ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. గుంటూరు ఛానల్ ప్రాజెక్టు పూర్తయితే పర్చూరు నియోజకవర్గంలోని రైతులకు సాగునీటి సమస్యలు తీరడమే కాకుండా, సుమారు 50 గ్రామాలకు త్రాగునీటి కొరత కూడా పరిష్కారం కానుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీంతో వ్యవసాయ ఉత్పత్తి గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడుతున్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషితో గుంటూరు ఛానల్ పనుల కోసం రూ. 274 కోట్లు కేటాయించినప్పటికీ, అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ పనులను రద్దు చేయడంతో ప్రాజెక్టు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. దీంతో పలు ప్రాంతాల్లో పనులు మధ్యలోనే ఆగిపోయాయి. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పలుమార్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి పర్చూరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే గుంటూరు ఛానల్ పనులకు మళ్లీ శ్రీకారం చుట్టాలని వినతిపత్రం సమర్పించారు. ఈ అంశంపై కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కూడా కలిసి సమస్యను వివరించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం గుంటూరు ఛానల్ ఆధునికీకరణ, పొడిగింపు భూసేకరణకు రూ. 100 కోట్లు కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిధుల కేటాయింపుతో భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తూ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ ప్రాజెక్టు అమలుతోపర్చూరునియోజకవర్గానికి సాగునీటి భద్రత కలగడంతో పాటు, వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నూతన ఉత్సాహం రానుందని రైతులు, ప్రజలు ఆశిస్తున్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి: ఎస్పీ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో కందుకూరు సబ్ డివిజన్ ను విలీనం ప్రక్రియలో భాగంగా ఉలవపాడు పోలీస్ స్టేషన్ స్థితిగ తులు, సిబ్బంది పని తీరును,కేసుల నమోదు,ప్రజలకు అందుతున్న సేవలు,శాంతి భద్రతలను క్షత్ర స్థాయిలో పరిశీలించడానికి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మంగళ వారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని,గదులను, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పట్టుబడిన వాహ నాలు,తదితర రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్,నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికా రులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరిత గతిన దర్యాప్తు పూర్తి చేసి తక్షణమే పిర్యదు దారులకు పరిష్కారం అందించాలని,మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని,మహిళలు,చి న్నారులపై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చెడు నడత కలిగిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ప్రతి



వాహనదారుడు హెల్మెట్ వాడాలని,రోడ్డు భద్రత నియమాలు పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పండుగలు,ఉత్సవాల సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ విలీనంతో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుం డా,పోలీస్ సేవ లు మరింత వేగవంతంగా, సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు .ప్రజా ఫిర్యాదులపై సత్వర స్పందన,కేసుల దర్యాప్తులో నాణ్యత,రికార్డుల నిర్వహ ణలో స్పష్టత ఉండాలని ఆదేశించారు. ఎస్పి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి చుట్టూ పరిసరాలు పరిశు భ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికా రులకు సూచించారు. గుడ్లూరు పోలీస్ పరిధిలో ఉన్న ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను,రామా యపట్నం పోర్ట్ ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్‌లో కొనసాగుతున్న నిర్మాణ పనులు,కార్మికుల భద్రత,పారి శ్రామిక కార్యకలాపాలు,భవిష్యత్ ప్రణాళికలపై ఎస్పీ వివరించారు. నిర్మాణ ప్రాంతాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం రామాయపట్నం పోర్ట్ నిర్మాణ ప్రాంతా న్ని ఎస్పీ పరిశీలించారు. పోర్ట్ అధికారులు జరుగుతున్న పనులు వివరించారు. పోర్ట్ పరిధిలో భద్రతా ఏర్పాట్లు, పోర్ట్ అభివృద్ధి నేపథ్యంలో చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. జిల్లాలోనే పోర్టు ఒక ముఖ్యమైన ప్రాంతమని,పోర్టు యాజమా న్యం సమన్వయముతో భద్రతను పటిష్టంగా ఉంచాలన్నారు. ఎస్పీ వెంట ఎస్బి డిఎస్పీ చిరంజీవి, కందుకూరు డిఎస్పీ సిహెచ్. వి.బాల సుబ్రమణ్యం, సిఐలు అన్వర్ బాషా,జి.మంగారావు,ఎస్ ఐదు సుబ్బారావు, వెంకటరావు ఉన్నారు.

# టిడిపి, వైసిపి నేతల మధ్య మాటల యుద్ధం

- విమర్శకు ప్రతి విమర్శ... మాటకు ప్రతి మాట
- నువ్వెంత అంటే నువ్వెంత అంటూ ఘాటైన వ్యాఖ్యలు
- అధికార, ప్రతిపక్ష పరస్పర విమర్శలతో రాజకీయ వేడి





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: స్థానిక నియోజ కవర్గ రాజకీయాల్లో గత కొద్ది రోజులుగా ఉద్రిక్త తలు మరింత పెరిగాయి. టిడిపి ఇంచార్జీ ఎరిక్షన్ బాబు, వైసీపీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ మధ్య గత రెండు రోజులుగా సాగుతున్న మాటల దాడులు మరింత ముదిరాయి. మీడియా వేదికగా ఇద్దరూ ఒకరి మీద ఒకరు తీవ్ర విమర్శలు గుప్పించడంతో ప్రాంతీయ రాజకీయాలు వేడెక్కాయి. ప్రస్తుతం రాష్ట్ర ంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా, అధికారాన్ని అడ్డం పెట్టుకుని అన్యాయాలు, అక్రమాలు చేస్తూ అధికార మదంతో మాట్లాడుతు న్నావు అని ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఎరిక్షన్ బాబును తీవ్రంగా తప్పుపట్టారు. కూటమి పాలనపై తీవ్ర విమ ర్శలు చేస్తూ, టిడిపి నాయకత్వం ప్రజా సమస్యలను పక్కన పెట్టిందని చంద్రశేఖర్ ఆరోపించారు. ఇదే సమయంలో ఎరిక్షన్ బాబు కూడా ఎమ్మెల్యేపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గ ప్రజలు ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపితే, వారి సమస్యలపై మాట్లాడాలని ఉన్న స్థానంలో అసెంబ్లీకి పోకుండా ఒక దొంగల చేతకాని దద్దమ్మల ఇంట్లో కూర్చుని ప్రజలకు సంక్షమ పథకాలు అందిస్తూ సూపర్ సిక్స్ పథకాలు అందించి ప్రజల అవసరాలు తీరుస్తూ వారికి మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై ఆధారంలేని ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికి అవమానమని వ్యాఖ్యానించారు. ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రభుత్వంపై వంకర మాటలతో వక్రీకరించి ప్రచారం చేయడం చేతకానితనానికి నిదర్శనం అని ఎరిక్షన్ బాబు మండిపడ్డారు. నువ్వు మాట్లాడిన మాటకు నేను మాట్లాడుతాను అన్న తరహాలో ఇద్దరు నేతలు పరస్పరం మరింత పదునైన విమర్శలు చేస్తుండ టంతో నియోజకవర్గ రాజకీయాల్లో వాతావరణం ఉత్కంఠంగా మారింది. ఇదిలా ఉండగా స్థానిక ప్రజలు మాత్రం ఇద్దరు నేతలు మాట్లాడుతున్న మాటల ఘర్షణను ఆసక్తిగా గమనిస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే ఇక ముందుముందు ఇంకా వీరి మధ్య మాటలు ఏస్థాయికి చేరుతయో అని ఈ విమర్శల వలన రాజకీయ విభేదాలు బయటకు వచ్చే అవకాశముందని ప్రజలు భావిస్తున్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం పరిధిలోని 36 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ క్రింద మంజూరైన 18,38,922 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం అందజేశారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి నెలకు రెండు సార్లు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రయివేటు వైద్యశాలల్లో చికిత్స పొంది ఆర్థికంగా దెబ్బతింటున్న పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి క్రింద నిధులు మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకుంటున్నదని తెలిపారు. అనంతరం మండలంలోని పేరంగుడిపల్లి వద్ద జరుగుతున్న నడికుడి శ్రీకాళహస్తి రైల్వే ట్రాక్ నిర్మాణం పనులను పరిశీలించారు .



## రోటరీ ఆధ్వర్యంలో 460వ రక్తదానం

అద్దంకి, మేజర్‌న్యూస్: రక్త హీనత సమస్యతో బాధ పడుతున్న అద్దంకి గరటయ్య కాలనీ వాసి దగ్గు కోటేశ్వరరావు (45) కి అత్యవసరముగా బి నెగటివ్ రక్తం ఎక్కించవలసినదిగా వైద్యుల చెప్పగా, వారు రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్, సింగర కొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకరరావుని సంప్రదించారు. ఆ మేరకు మురళీ సుధాకరరావు ప్రోత్సాహంతో ఆర్టీసీ బస్టాండ్ వద్ద కూరగాయల వ్యాపారం చేసే మారం వరప్రసాదరావు (49) రక్త దానం చేశారు. ఇది మురళీ సుధాకరరావు ప్రోత్సహించి చేయించిన 460 వ రక్త దానం. ఈ కార్యక్రమములో రోటరీ అధ్యక్షులు బాచిన పూర్ణ చంద్రరావు, కార్యదర్శి అలహరి హరిప్రసాద్, చప్పిడి వీరయ్య పాల్గొన్నారు.



## స్టడీ మెటీరియల్స్ పంపిణీ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకుల పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 456 మంది విద్యార్థులకు కంచర్ల ఫౌండేషన్, కందుకూరు వారి ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఉచితంగా సుమారు రూ. 50వేలు విలువైన స్టడీ మెటీరియల్‌ను మంగళవారం పంపిణీ చేశారు. మండల పరిధిలోని పాఠశాలల ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో నూరు శాతం ఫలితాలను సాధించడానికి కృషి చేస్తామని తెలిపారు.



## సూపరింటెండెంట్ కలిసిన మాల ఉద్యోగులు, నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఏరియా హాస్పిటల్ సూపరిం టెండెంట్ ఆదాంని మర్యాదపూర్వకంగా కలిసిన మాల ఉద్యోగులు మాల మహానాడు అధ్యక్షులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించడం జరిగినది. కార్యక్రమంలో మాల ఉద్యోగుల జేఏసీ జి.శామ్యూల్ రాజ్, పి.కృపా రక్షణ్, టెంట్ హౌస్ దాస్, లొక్కు రమేష్, యం.నెమలిగుండం, జె.యెహూన్ రాజ్, సిహెచ్.రాబర్ట్, బి.కృష్ణ, యం.యేసు రత్నం, జి.ఓబుల్, యం.సునీల్, ఎం.సురేష్ ఎం.శ్రీకాంత్ ప్రసాద్, డాక్టర్ పల్లె ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.




## సర్వీస్ రిజిష్టర్లు సరి చేయాలని ఎపిటిఎఫ్ వినతి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలో ఉపాధ్యాయులకు సంభందించి సర్వీస్ రిజిష్టర్లు(ఎస్.ఆర్) అధికారులు నిర్లక్ష్యంతో తప్పులతడకగా రాయడం వలన ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయి ఇబ్బందులు పడుతున్నట్లు వెంటనే సర్వీస్ రిజిష్టర్లు సరిచేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మండలశాఖ తరపున ఎపిటీఎఫ్ జిల్లాఅధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ అధ్వర్యంలో ఎంఇఓ ప్రసాదరావుకు వినతిపత్రం అందజేశారు. మంగళ వారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రం నందు ఎంఇఓను ఎపిటీఎఫ్ నాయకులు కలిసి సర్వీస్ రిజిష్టర్లతో ఉపాధ్యాయుల సర్వీసుకు సంభందించి తప్పుడు నమోదు చేశారని మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడుకు మెడికల్ సెలవులకు సంభందించి పొరపాట్లు జరిగినట్లు గుర్తించినట్లు పాఠశాలకు హాజరైన రోజుల్లో సెలవులు మంజూరు చేసినట్లు యస్.ఆర్ నందు నమోదు చేశారని ఉపాధ్యాయుల హాజరుపట్టీ, సర్వీస్ రిజిస్టర్ కు అదేవిధంగా ఎంఇఓ ఉత్తర్వులు సర్వీసు రిజిస్టర్ నందు నమోదు సక్రమంగా లేవని అధికారుల వలన ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నట్లు రికార్డులు పరిశీలించి సరిచేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఎపిటీఎఫ్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ నాయబ్ రసూల్, తోటశ్రీనివాసులు,జె.యస్.ఆనంద్ బాబు, శ్రీనివాసులు, రామసుబ్బారావు, చెన్నయ్య, రవీంద్ర, సుబ్బారాయుడు, బాజి, అహ్మద్, సాయికుమార్, చంద్రశేఖర్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, నారాయణ, బి.రవీంద్ర ఉన్నారు.




## గ్రేస్ సర్వీస్ సొసైటీ సేవలు అభినందనీయం

బాపట్ల మేజర్‌న్యూస్: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని బేతనీ కాలనీ మరియు సాల్వేషన్ ఆర్మీ చెంగిస్ ఖాన్ పేటలో గల 170 మంది కుష్టి వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు ఖమ్మం లోని గ్రేస్ సర్వీస్ సొసైటీ బిషప్ ఎం జాబ్ ద్వారా క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం సందర్భంగా బాపట్ల జిల్లా డిస్టిక్ లెప్రసీ మరియు టీవీ హెచ్ఐవి అధికారి గారైన డాక్టర్ సోమ్లా నాయక్. మరియు డిస్టిక్ న్యూక్లియస్ ఆఫీసర్ గారైన మహమ్మద్ సాదిక్ గారు సమస్త వర్కింగ్ ప్రెసిడెంట్ గారైన మీా ప్రసాద్ గార్లచే బియ్యము మరియునూతన వస్త్రములు దుప్పటను పంపిణీ ఉన్నారు. అంతేకాకుండా వృద్ధుల భోజనశాలకు బియ్యము మరియు కందిపప్పు వంట నూనె ను పంపిణీ చేసి ఉన్నారు. సుబ్బరాజు. మరియు శ్రీనివాస్. గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ప్రతినిధి రమేష్. బేతనీ కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## అపరాల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నిజాంపట్నం, మేజర్ న్యూస్: అపరాల్లో సస్యరక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు అద్దేపల్లి లక్ష్మి తెలిపారు.పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని బావాజీపాలెం, నిజాంపట్నం గ్రామాల్లో పర్యటించి రైతులతో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మినుము, పెసర పంటలు ప్రస్తుతం 20–25 రోజుల కీలక దశలో ఉన్నాయని, ఈ దశలో చిత్తపురుగులు, పొగాకులద్ద పురుగులు తీవ్రంగా ఆశించి ఆకులను తింటూ కాండాన్ని మోడుగా మిగులుస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీఏఏలు జాన్ రాజు, నాగమణి, నాగరాణి, వీఆర్వోతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## కారు అపహరణ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: కారు అపహరణకు గురైన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. మద్దిపాడు మండలం సీతారాంపురం కష్టాల వద్ద కారు సడన్గా చెడిపోవడంతో పక్కన ఆపివేశారు. బసవన్నపాలెం గ్రామానికి చెందిన ఏ.రాజేష్ కుమార్ తమ బంధువులు అత్యవసర నిమిత్తం శుక్రవారం రాత్రి ఒంగోలులోనే కార్పొరేట్ వైద్యశాలకు శుక్రవారం వెళ్లారు. హాస్పిటల్‌లో పనులు ముగించుకొని వచ్చి చూసే వరకే అక్కడ కారు కనిపించలేదు. చుట్టుపక్కల ప్రాంతంలో వెతికిన కారు ఎలాంటి ఆచూకీ లేదు దీంతో మద్దిపాడు పోలీసులకు సోమవారం రాత్రి ఫిర్యాదు చేయగా మద్దిపాడు ఎస్సై వెంకట సూర్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పంచాయతీ, మున్సిపల్ విభాగాలు సమర్థవంతంగా వ్యవహరించాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



పంచాయతీ, మున్సిపల్ విభాగాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. జిల్లాలో అమలవుతున్న పనులు ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ఉండాలని కలెక్టర్ వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. గ్రామాల్లో ప్రతి రోజు ఇంటింటి నుంచి చెత్త సేకరణ జరగాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో పంచాయతీ కార్యదర్శులు, డిప్యూటీ ఎంపిడివోలు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. చెత్త సేకరణలో యాభై శాతం కంటే తక్కువ పనితీరు ఉన్న మండలాలపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అదే సమయంలో మంచి ఫలితాలు సాధించిన పంచాయతీ కార్యదర్శులను అభినందించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ పనితీరు కనబరిచిన సిబ్బందికి అవార్డులు అందజేస్తామని తెలిపారు. బహిరంగ మల విసర్జన రహిత గ్రామాల లక్ష్యంతో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేయాలని, మురుగు నీటి కాలువలు, సముదాయ మరుగుదొడ్ల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కర్లపాలెం మండలంలో సముదాయ మరుగుదొడ్ల పనులు ప్రారంభం కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసి వెంటనే మొదలుపెట్టాలని సూచించారు. గ్రామాల్లో సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాలు పెంచాలని, మంచి ఫలితాలు సాధించిన గ్రామాల విధానాలను ఇతర గ్రామాల్లో అమలు చేయాలని ఎంపిడి వోలకు సూచించారు . స్వామిత్వ సర్వే పనుల్లో జాప్యంపై కొల్లూరు మండల అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. నిర్ధిష్ట కాలంలో స్వామిత్వ సర్వే పూర్తికాలవన్నారు. సమీక్ష సమావేశంలో సర్వే ఏడి అల్తాఫ్, డిజివో విజయలక్ష్మి, డిపివో ప్రభాకర్,ఆర్డబ్ల్యూఎస్ఎస్ ఈఈ అనంత రాజు, మండల అధికారులు పాల్గొన్నారు.

## కుల ధృవీకరణ పత్రాలను విచారిస్తున్నాం: కలెక్టర్

**సూర్య ప్రతినిధి బాపట్ల**



కుల ధృవీకరణ పత్రాలను సుమోటోగా తీసుకుని విచారిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ స్పెషల్ సిఎస్ దృష్టికి తీసుకువెళ్లారు. రాజధాని అమరావతి నుంచి డబ్ల్యూ ఆర్ డి స్పెషల్ సి ఎస్ డి సాయి ప్రసాద్, సి సి ఎల్ ఏ చీఫ్ కమిషనర్ జయలక్ష్మి కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో రెవెన్యూ అంశాలపై మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. కుల ధృవీకరణ పత్రాల కొరకు ప్రజలు భవిష్యత్తులో ఇబ్బందులు పడకుండా విచారించిన తదుపరి ఆన్ లైన్ లో నిక్షిప్తం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. బాపట్ల జిల్లాలో మూడు లక్షల 94 వేల 172 మంది ధృవీకరణ పత్రాలను సుమోటోగా విచారించి ప్రభుత్వ వెబ్ సైట్ లో నిక్షిప్తం చేశామన్నారు. మూడు లక్షల 25 వేల 834 మంది కుల ధృవీకరణ పత్రాల విచారణ పూర్తికాగానే ఆమోదించినట్లు తెలిపారు. మిగిలిన వాటి విచారణ త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. తద్వారా కుల ధృవీకరణ పత్రాల కావలసినవారు అంతర్జాలంలో ఎప్పుడైనా చేసుకునే వేసులుబాటు ఉంటుందన్నారు. సమావేశంలో జిల్లా నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, కలెక్టరేట్ కోఆర్డినేషన్ పర్యవేక్షకులు షేక్ షఫీ, ఈ డి ఎం కుమార్ రాజన్, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతిగృహంలో ఆకస్మికంగా తనిఖీ



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాల మేరకు బేస్తవారిపేటలోని సాంఘిక సంక్షమ శాఖ బాలికల వసతి గృహాన్ని మార్కాపురం జిల్లా సాంఘిక సంక్షమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మి నాయక్ మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి నాయక్ వసతి గృహంలోని వంటగది, స్టోర్ రూమ్, తాగునీటి వసతులు మరుగుదొడ్లను క్షణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో డిడి స్వయంగా విద్యార్థులతో కలిసి అల్పాహారం (ఇడ్లీ, చట్నీ) తిని, ఆహార నాణ్యతను పరీక్షంచారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ. మెనూ ప్రకారం భోజనం అందుతుందా? ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. వసతులు బాగున్నాయని, వైద్యులు క్రమం తప్పకుండా వస్తున్నారని విద్యార్థులు డిడికి తెలిపారు. వార్షిక పరీక్షల దృష్ట్యా పదవ తరగతి విద్యార్థుల విద్యా ప్రగతిపై అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సి హెచ్ స్వర్ణలత మరియు వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పెద్దన్న పాత్ర పోషించిన కాపులకు అవమానం: వేల్పూరి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పెద్దన్న పాత్ర పోషించిన కాపులకు అవ మానం జరిగిందని కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం భట్టిప్రోలులో స్థానిక విలేకరు లతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 24 మంది ప్రముఖుల జయంతి, వర్ధంతి లను రాష్ట్ర కార్యక్రమాలు గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్నద న్నారు. స్వర్ణయుగం పాలన అందించిన,దేశ భాష లందు తెలుగు లెస్స అని తెలుగు భాష కు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన దక్షణ భారత దేశ రాజు శ్రీకృష్ణ దేవరాయలు, స్వాతంత్రము కొరకు పోరాటం చేసి వీర మరణం పొందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు,పల్నాడు జిల్లా కు చెందిన పుల్లరి ఉద్యమ వీరుడు కన్నెగంటి హనుమంతు, పోలవరం జిల్లా రంపచోడవరం కు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర వీరుడు ద్వారబందాల చంద్రయ్య నాయుడు,కలియుగ భీముడు కోడి రామ్మూర్తి నాయుడు,మహానటి,దాన శీలి నిస్సంకర సావిత్రి,పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని ఆవరణ నిరాహారదీక్ష చేసి,హత్యకు గురైన విజయవాడ మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహన్ రంగా లలో ఒక్కరి జయంతి,వర్ధంతి లను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించకుండా అవమానం చేయడం సిగ్గుచేటన్నారు. పెద్దన్న పాత్ర పోషిస్తూ,ప్రాణాలు పణంగా పెట్టి కాపులు నిర్వహిస్తే కూటమి నేతలకు నిర్లక్ష్యం ఎందుకు అని సిఎం చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను కాపు ఉద్యమ నేత శ్రీనివాసరావు ప్రశ్నించారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కాపు ప్రముఖులకు వెంటనే జయంతి, వర్ధంతి నిర్వహించి,జిల్లా కు పేర్లు పెట్టాలని డిమాండ్ చేశారు.

## పంచాయతీ నిధులు గోల్‌మాల్‌పై విచారణ

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువలపాడు పంచాయతీ నిధులు గోల్మాల్ పై డివిజనల్ పంచాయతీ అధికారి సుబ్బారావు మంగళవారం విచారణ చేపట్టారు. గ్రామంలో 10లక్షలు నిధులు గోల్మాల్, అయ్యాయంటూ సాక్షదాయాలతో జిల్లా కలెక్టర్ పి.రాజబాబుకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు విచారణ అధికారిగా డిఎల్పిఓను కలెక్టర్ నియమించారు. ఈ మేరకు కలుజువలపాడుగ్రామ సచివాలయంలోపంచాయతీనిధులపై విచారణ చేపట్టారు10వర్కులకు గానూ ఫిర్యాదులు పేర్కొన్నారు. ఒక్కొక్క పనికి ఏం బుక్కును పరిశీలించవలసిందని, పని ప్రదేశాన్ని కూడా పరిశీలించి వాస్తవమా లేదా అనేది తేలాల్చి ఉందని తెలిపారు. చిందులేసిన పంచాయతీ కార్యదర్శి కలుజులపాడు పంచాయతీనిధులు గోల్మాల్ పై మార్కాపురం డిఎల్పిఓ సుబ్బారావు విచారణ చేస్తున్న సమయంలో కొందరు విలేకరులు అక్కడికి వెళ్లడంతో పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ చిందులు వేశారు ఈ విచారణ చేస్తున్న విషయం మీకు ఎలా తెలుసు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి నిధులు గోల్మాల్, సాధారణమైన అని పంచాయతీల్లో గోల్మాల్,ఉంటాయని ఇవన్నీపట్టించుకోకూడదు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిధులు పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ ఇద్దరు కుమ్మక్కై, పంచుకున్నట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం.

## ఉపాధి అధికారులు లేకుండా ఉపాధి హామీ గ్రామసభ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పథకం గ్రామసభలో ఉపాధి హామీ అధికారులు లేకుండా సభ నిర్వహించడం ఏమిటని తెలుగుదేశం పార్టీ నాయకులు మద్ద ఆంజనేయులు ప్రశ్నించారు. సోమవారం మద్దిపాడు సచివాలయంలో ఉపాధి హామీ గ్రామసభను గ్రామ సెక్రటరీ షేక్ నూరుల్లా భాష అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో సర్పంచ్ మద్దిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు సక్రంగా జరిగే విధంగా చూడాలని తెలిపారు. దీంతో ఉపాధి హామీ పథకం ఏపీఎం ధనుంజయ వర్మ లేకుండా ఉపాధి హామీ గ్రామ సభ ఎలా జరుపుతారని తెలుగుదేశం పార్టీ నాయకులు మద్ద ఆంజనేయులు ప్రశ్నించడంతో గ్రామ సెక్రటరీ నూరుల్లా సమాధానం చెప్పలేకపోయారు. సీతారాంపురంలో ఎమ్మెల్యే గ్రామ సభకు అధికారులు వెళ్లారని తెలిపారు.

## పిడికిటివానిపల్లె వ్యక్తిపై టిడిపి నేతలు ఫిర్యాదు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గూడూరి ఎరీక్షన్ బాబు పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు, అసత్య ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో టీడీపీ నేతలు అధికారులను ఆశ్రయించారు. పుల్లలచెరువు మండలం పిడికిటివానిపల్లె పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన నారు వెంకట మహేష్ రెడ్డి అనే వ్యక్తి నిర్ధారణలేని ఆరోపణలు, అవమానకర వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం కొనసాగిస్తున్నాడని పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టీడీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కేశనపల్లి బక్కయ్య మంగళవారం పుల్లలచెరువు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి అధికారికంగా ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా బక్కయ్య మాట్లాడుతూ పార్టీ నాయకుల వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడానికి, ప్రజల్లో అపోహలు సృష్టించడానికి ఉద్దేశపూర్వకంగా ఈ అసత్య ప్రచారం జరుగుతుందన్నారు.